జన రాజకీయం కోసం ...

₹ 10/-

# లోక్‌సత్తా టైమ్స్

సంపుటి - 5 సంచిక - 08 పక్షపత్రిక ఏప్రిల్ 16-30, మే 1-15, 2014




## ఊరు... వాడ... ఈల హోరు





# లోక్‌సత్తాపార్టీ ప్రచార దృశ్యాలు















జన రాజకీయం కోసం...

# లోక్‌సత్తా టైమ్స్

పక్షపత్రిక

ఏప్రిల్ 16-30, మే 1-15 2014

సంపుటి - 5 సంచిక - 08

## లోపలి పేజీల్లో...

మౌన ప్రేక్షకులుగా మిగిలిపోవద్దు - 5

మార్పు కోసం పనిచేయాలి - 13

అవినీతి రాజకీయం పోవాలి - 15

అవినీతిని అరికట్టడం సాధ్యం - 17

లోక్‌సత్తా పార్టీ అభ్యర్థులు (తెలంగాణ) - 24

లోక్‌సత్తా పార్టీ అభ్యర్థులు (ఆంధ్రప్రదేశ్) - 26

బుల్లి తెర నటుల సత్తా - 28

ఆరోపణలపై విచారణకు లోక్‌సత్తా సిద్ధం - 29

కేసీఆర్ విద్వేష రాజకీయాన్ని సహించం - 30

అవినీతి నిరోధక, విదేశీఖాతా చట్టాల్ని మార్చాలి - 32

సిరివెన్నెల బహిరంగ లేఖ - 34

## సంపాదక వర్గం

డా॥ జయప్రకాష్ నారాయణ్
ప్రధాన సంపాదకులు

డి.వి.వి.యస్. వర్మ
సంపాదకులు

సంపాదక వర్గం

పి. రవిమారుత్
బండారు రామ్మోహన్‌రావు
ఓంకార్
డా॥ ఆలూరి విజయలక్ష్మి
కె.వి. కుటుంబరావు

బుక్ & కవర్ డిజైన్ : సునీత ఆరిమిల్లి
డి.టి.పి : కె. శ్రీలత
ఫొటోలు : ఎన్. సంజీవ్ కుమార్

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విపరీత ధోరణులు

ఎన్నికలు రాను రాను ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేసేవిగా రూపాంతరం చెందాయి. ఈ ఎన్నికల్లో ధన రాజకీయం వికృతరూపం ఆవిష్కృతమైంది. అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపికకు కోట్ల డబ్బు ఖర్చు పెట్టగలగడమే గీటురాయిగా చేసుకున్నాయి. ఎన్ని కోట్లు ఇస్తావు- ఎన్ని కోట్లు ఖర్చు పెట్టగలవు అన్నదే అన్ని పార్టీలకు కొలబద్ద అయింది. పర్యవసానంగా ఎన్నికల్లో కార్పొరేట్ శక్తుల ప్రవేశం సుగమం అయింది. రాజకీయాన్ని డబ్బున్న వాళ్లు కబ్జా చేయడం పరాకాష్టకు చేరింది. మొత్తం దేశానికే డబ్బు రాజకీయానికి ఆంధ్రప్రదేశ్ తలమానికం అయింది.

మన ప్రజాస్వామ్యంలో అందరికీ ఓట్లు వున్నాయి. కాని ఎన్నికల్లో పోటీ చెయ్యడం కొందరికే పరిమితం అయింది. ఓట్లు సామాన్యులవి, అధికారం మాత్రం డబ్బున్న కబ్జాకోరులదీ అయింది. ఏ పార్టీకి ఓటు వేసినా అధికారంలోకి వచ్చేది ఈ కబ్జాదారులే అవుతున్నారు. మన ప్రజాస్వామ్యాన్ని ఈ రాజకీయ దుర్మార్గం అపహాస్యంపాలు చేస్తున్నది. సామాన్యులు తమ ఓటుతో ఈ ధన రాజకీయంపై వేటు వెయ్యకపోతే శాశ్వతంగా ఈ విషవలయంలోనే చిక్కుకుంటారు. ఇక సామాన్యుల గొంతుకు ప్రాతినిధ్యం వహించేవారు కరువైపోతారు.

ఎన్నికల్లో డబ్బు- డబ్బు- డబ్బు- ఎన్నికల తర్వాత అవినీతి - అవినీతి ఇదే రాజకీయం అవుతుంది. అభివృద్ధి అంతరించి స్వప్రయోజన రాజకీయం పైచేయి అవుతుంది.

ఇక రెండవ అంశం : రాజకీయాల్లో క్రిమినల్స్‌కు, నేరస్త ముఠాలకు వున్న స్థానం ఇప్పుడు ఆర్థిక నేరస్తులు ఆక్రమించుకున్నారు. వీళ్లు పార్టీలనీ, క్రిమినల్స్‌నీ కొనుగోలు చేసే స్థితిలో వున్నారు. డబ్బుతో రాజకీయం అంతిమంగా ఆర్థిక నేరస్తులు - అడ్డదారుల్లో, అవినీతి మార్గాలలో కోట్లకు పడగలెత్తినవాళ్లే రాజకీయ నాయకులుగా చెలామణి అవుతారు. ఇటు రాష్ట్ర ఖజానాని దోచుకోవడంతోపాటు గనులు, సముద్రతీరాలు, ప్రకృతి వనరులు దోచుకోవడమే రాజకీయం అవుతుంది. ఇది ధన రాజకీయానికి పరాకాష్ట. అదీ ఆంధ్రప్రదేశ్‌లోనే పట్టు సంపాదిస్తున్నది.

ఇప్పుడు పార్టీలు జనజవనాన్ని పట్టించుకునే ఎజెండా జోలికి పోవడం లేదు. ఓట్లు రాల్చే పథకాలు, వరాల చుట్టూ తిరుగుతున్నారు. అనుచిత ఉచితాలను పోటీపడి ప్రకటిస్తున్నారు. ప్రభుత్వ ఖజానాన్ని, ప్రకృతి వనరుల్ని తాము దోచుకోవడం, ఓట్లుకోసం కొంత ప్రజలకు పంచిపెట్టడం ఈ పార్టీల విధానం అయింది.

మార్పు మేం సాధిస్తామంటే మేం సాధిస్తామంటూ ఈ పార్టీలు పోటీపడి చేస్తున్న ప్రకటనలు ప్రజల మతిమరుపు మీద నమ్మకంతో చేస్తున్న బూటకాలు తప్ప వేరు కావు. ఈ ఎన్నికల్లో ఈ ప్రచారం పరాకాష్టకు చేరింది. 9 సంవత్సరాలు పాలించింది ఒకరు. ఐదేళ్లు పాలించిన తండ్రికి వారసుడుగా ప్రకటించుకున్నది మరొకరు.

మద్యాన్ని ఏరులై పారించిన వారే దానిని నిరోధిస్తామని ప్రకటిస్తున్నారు. విద్యుత్ కోతలలో రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన వారే ఇప్పుడు పుష్కల విద్యుత్ ప్రకటకలు గుప్పిస్తున్నారు. వ్యవసాయాన్ని లాభసాటి చెయ్యడంలో దారుణంగా విఫలమైన వారే, ఇప్పుడు రైతు రాజ్యం తెస్తామంటున్నారు. పట్టణాలలో, గ్రామాలలో శుద్ధి చేసిన మంచినీరు, ఈగలు, దోమలు లేని పారిశుద్ధ్యాన్ని అందించలేని వాళ్ళు ఇప్పుడు స్వర్ణాంధ్ర, సింగపూర్, మలేషియా గురించి మాట్లాడుతున్నారు. గతిలేని వాళ్లకే ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులు అన్నంతగా భ్రష్టు పట్టించిన వారే ఇప్పుడు విద్య, వైద్యం తమ వల్ల సాధ్యమని ప్రగల్భాలు పలుకుతున్నారు. పార్టీలు మారుతున్నా జెండాలు మారుతున్నా, నేతలు మారుతున్నా ఆ మార్పు పాలనలో కనిపించడం లేదు. ఇది ఎన్నికల్లో రాజకీయ వంచన. అన్ని రంగాలలో రాజకీయాల్ని భ్రష్టు పట్టించిన వాళ్ళని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేసిన వాళ్లని రాజకీయంగా సామాన్యులు తమ ఓటుతో సమాధి చెయ్యకపోతే ఈ నాటకం ఇలాగే సాగిపోతుంది.



# కార్టూన్ కార్నర్

## రచనలు పంపండి

'లోక్‌సత్తా టైమ్స్' పత్రికలో ప్రచురణ కోసం వ్యాసాలు, గేయాలు, కార్టూన్‌లు, ఉత్తరాలు ఈ కింది చిరునామాకు పంపండి.


**ఎడిటర్, లోక్‌సత్తా టైమ్స్,**

*8-2-674బి/2/9, ప్లాట్ నం : 93*
*హ్యాపీ వ్యాలి, రోడ్ నం. 13ఎ,*
*బంజారాహిల్స్, హైదరాబాద్ - 500 034*

**ఫోన్ నంబర్లు :**
***040- 23311817, 23311819, 23311820, 23312829***
**ఫ్యాక్స్ : *040-23310612***
accountsdept@loksatta.org
loksattatimeslsp@gmail.com


## చందా వివరాలు

జన రాజకీయ వాణి 'లోక్‌సత్తా టైమ్స్' పత్రిక చందాదారులుగా చేరండి... చేర్పించండి. సంప్రదించవలసిన ఫోన్ నం: **040-23311817**

విడి ప్రతి : రు. *10* ,
ఏడాది చందా : రు. *200*
మూడేళ్ళ చందా : రు. *500*

చందా రుసుమును "లోక్‌సత్తా టైమ్స్" ఎకౌంట్ నం: *62007167836* ఎస్.బి.హెచ్., పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ-మెయిల్ చెయ్యవచ్చు.

## లోక్‌సత్తా ప్రకటన రేట్లు

| | బ్లాక్ & వైట్, | మల్టీకలర్ |
|---|---|---|
| సగం పేజీ | ₹ 2,500 | |
| పూర్తి పేజీ | ₹ 5,000 | ₹ 10,000 |
| సెంటర్ స్ప్రెడ్ | ₹ 10,000 | ₹ 20,000 |
| బ్యాక్‌పేజి | - | ₹ 20,000 |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |

♦ ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/డిడి రూపంలో పంపగలరు.

# మౌన ప్రేక్షకులుగా మిగిలిపోవద్దు

- డా॥ జయప్రకాష్ నారాయణ్

రెండో ప్రపంచయుద్ధకాలంలో ఓ కవి ఇలా రాశారు– "ముందుగా నాజీలు యూదుల కోసం వచ్చారు. నేను యూదుణ్ణి కాదు, అందుకని పట్టించుకోలేదు. ఆ తరవాత నల్లవాళ్ల కోసం వచ్చారు. నేను నల్లవాణ్ణి కాదు, అందుకని పట్టించుకోలేదు. ఆ తరవాత ట్రేడ్ యూనియనిస్టుల కోసం వచ్చారు. నేను ట్రేడ్ యూనియన్లలో లేను, అందుకని పట్టించుకోలేదు. చివరికి నాకోసం వచ్చారు. చుట్టూ చూస్తే నన్ను రక్షించటానికి ఎవరూ మిగలలేదు".

ఆ మాటల అంతరార్థం ఈవేళ మనకు కూడా వర్తిస్తుంది. చెప్పాలంటే, ఇంకా విస్తృతంగా, ఇంకా ప్రాముఖ్యతతో. మన జీవితంలోని ప్రతిరంగాన్ని, ప్రతి అడుగునీ ప్రభావితం చేసే రాజకీయరంగం పట్ల మనం వ్యవహరిస్తున్నతీరుకు ఆ కవి మాటలు అక్షరాలా వర్తిస్తాయి.

ఈవేళ్టి తాత్కాలిక ప్రయోజనాల కోసం రేపటి జీవితాలు, తరాలు ఏమైనా ఫర్వాలేదు అని అవినీతి, పెత్తందారీ రాజకీయాన్ని, అణచివేతను, అన్యాయాన్ని మౌనప్రేక్షకుల్లా సహిస్తూ మంచి మార్పు కోసం కనీసస్థాయి ప్రయత్నం కూడా మనం చేయటం లేదు. పార్టీలు కొన్ని కుటుంబాల సొంత ఆస్తులుగా మారిపోయినా, అవినీతిపరులే నీతిసూత్రాలు వల్లిస్తూ గద్దెనెక్కుతున్నా, వారసులే అధినేతలవుతున్నా, స్థానికంగా కుల,మతాల కుంపట్లు రగులుతున్నా మనం మాత్రం కనీసం ఓటు విలువను పట్టించుకోం, రాజకీయాల్ని పట్టించుకోం, మార్పు కోసం ఆలోచన చేయం, మార్పు కోసం ప్రయత్నించేవారికి మద్దతివ్వం. పోలింగ్‌బూత్‌లకు వెళ్లాలన్నా పెద్దత్యాగంలా భావిస్తుంటారం. ఒకవేళ వెళ్లినా కులం,మతం,ప్రాంతం,భాష వంటి సంకుచిత ధోరణులతోనే ఓటు వేస్తాం. ప్రజలు గొర్రెలు అని బహిరంగంగా చెబుతున్న నేతలకే ఓటు గుద్దుతుంటాం. మనకు నచ్చని పార్టీని ఓడించటానికి అంతకంటే కాస్త తక్కువ రాక్షస రాజకీయం చేసే పార్టీకి ఓటువేస్తున్నాం తప్ప, అసలు రాక్షస రాజకీయాన్ని అంతంచేసే పార్టీకి ఓటువేసి తలెత్తుకుని సంతోషంగా బతుకుదామని, భావితరాలకు మంచి సమాజాన్ని అందించాల్సిన బాధ్యతను నెరవేరుద్దామని ప్రయత్నించటం లేదు. మనం ఉన్న సమాజం సరిగాలేదని, జరగాల్సిన అభివృద్ధి జరగటంలేదని అడుగడుగునా మనకు తెలుస్తూనే ఉంది. కానీ వాటిని ఎలా మార్చాలి, ఆ పరిష్కారంలో మనం ఎలా భాగస్వాములం కావాలి అని ఎందుకు ఆలోచించి ప్రయత్నం చేయలేకపోతున్నాం. తాత్కాలిక దృష్టిని దాటి కొంచెం లోతుగా ఆలోచిస్తే మనకు జరుగుతున్న నష్టం దిగ్భ్రాంతి కలిగించకమానదు. ఇప్పటికే చాలా సహించాం, ఇంకా మన మనసులోని నిర్వేదాన్ని, నిర్లక్ష్యాన్ని, ఉదాసీనతను పారదోలి రాజకీయాల్ని ప్రక్షాళన చేసుకునేందుకు, అందుకు ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా ఎన్నికల సంస్కరణలను సాధించుకునేందుకు ముందుకు కదలకపోతే భారీ మూల్యం చెల్లిస్తాం. ప్రపంచంలో అంతకుముందు వేలసంవత్సరాలుగా వచ్చిన మార్పులన్నీ కలిపినా 20వ శతాబ్దంలో వచ్చిన మార్పులకంటే చాలా తక్కువగా కనిపిస్తాయి. ఎందుకంటే, శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం, ప్రపంచీకరణ. కాబట్టి మంచికైనా, చెడుకైనా కూడా ఈ 21వ శతాబ్దంలో కాలం ఎంతో విలువైంది. మనం ఓ ఐదేళ్లు నిర్లక్ష్యంగా వ్యవహరించినా, తప్పుడు నిర్ణయాలు తీసుకున్నా అందుకు భారీమూల్యం చెల్లించాల్సి ఉంటుంది. అందుకే, రాజకీయ, ఎన్నికల వ్యవస్థలలో మార్పు కోసం ఈవేళ్టి నుంచే సిద్ధమై కదలటం కార్యదక్షులు చేయాల్సిన పని. మన సమస్యను మనం పరిష్కరించుకోకుండా బైటి నుంచి ఎవరూ మనకు సాయం చేయరు. అది వ్యక్తికైనా, కుటుంబానికైనా, సమాజానికైనా, దేశానికైనా నిర్ద్వంద్వంగా వర్తించే సూత్రం.

ఏ అంశాల ప్రాతిపదికన ఈ ఎన్నికల రాజకీయాలలో మార్పులు తెచ్చుకోవాలో ముందుగా కొంత స్పష్టత తెచ్చుకుని కార్యాచరణలో రాజీలేకుండా వ్యవహరించాలి.

మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ఆ స్వేచ్ఛ ద్వారా చాలా పెద్ద మార్పు వస్తుందని అందరూ ఆశపడ్డారు. అందుకే దేశస్వాతంత్ర్యం కోసం ప్రజలంతా ఏకమై పోరాడారు. కానీ స్వాతంత్ర్యం వచ్చిన 20ఏళ్లకే ఆ ఆశ స్థానంలో నిరాశానిస్పృహలు ఆవరించాయి. దేశస్వాతంత్ర్యంకన్నా భారతదేశాన్ని ఏకతాటి మీద తేవటమే గాంధీజీ సాధించిన పెద్దవిజయంగా మిగిలిపోయింది. భారతదేశం వంటి సంక్లిష్టత,

అవిద్య, వైవిధ్యం, తీవ్ర వెనకబాటుతనం, వివక్షలు ఉన్న దేశంలో పరిపాలనకు, ఓటుకు ఉన్న సంబంధాన్ని అర్థమయ్యేలా చేసేందుకు పటిష్టవ్యవస్థలు అవసరమనే విషయంలో మన తొలితరం నేతలు కొంత గందరగోళంతో వ్యవహరించారు. నాటి దేశవిభజన, కల్లోలాలు వంటివి వారిలో భయాల్ని పెంచివుండొచ్చు. కానీ ఆ కారణాలతో వారు కేంద్రీకృత పాలనవైపు మొగ్గుచూపటం జాతీయోద్యమ స్ఫూర్తి కనుమరుగవటం, ప్రజలలో ప్రభుత్వం నుంచి ఆశించిన సేవలు ఓ హక్కుగా అందుతాయని ఏళ్ల తరబడి ఆశించిన ప్రజలకు తెల్లదొరలు పోయి నల్లదొరలు వచ్చారన్న భావన కలగటంతో వ్యతిరేక ఫలితాలకు దారితీయటం మొదలుపెట్టింది. కేంద్రీకృత పాలన పాతుకుపోయి స్థానిక అవసరాల కోసం ఎమ్మెల్యేలు, ఎంపీల మీద విపరీత ఒత్తిడి పెట్టటం, ఎంత ప్రయత్నించినా ఈ వ్యవస్థలో 20-30శాతానికి మించి పనులు నెరవేర్చలేకపోవటంతో నిజాయతీపరులు రాజకీయాల నుంచి తప్పుకోవటం, ప్రజల భావోద్వేగాలను, చిన్నచిన్న అవసరాలనూ సంతృప్తిపరిచేందుకు వ్యక్తిగత సమయం కూడా లేకుండా వెచ్చిస్తున్న ప్రజాప్రతినిధులు ఆ క్రమంలో అవినీతికి పాల్పడటం మొదలైంది. చట్టసభలలో గళం వినిపించాల్సిన ఎమ్మెల్యేలు అక్కడ విఫలమవుతూ ప్రజాస్వామ్యానికి అత్యున్నత పీఠాలుగా భాసించాల్సిన ఆ సభల్ని కించపరుస్తూ ప్రజలతో మమేకం పేరుతో కొత్తగా కార్యనిర్వాహక పాత్ర పోషించటం మొదలుపెట్టారు. రాజకీయాలు కేవలం గెలుపు, అధికారం చుట్టూ తిరుగుతూ అందుకోసం ఎంతకైనా దిగజారటం తీవ్రతరమైంది. దానికితోడు ఒక్క ఓటు ఎక్కువ వచ్చినా గెలిచినట్టే అనే ఇప్పుడున్న ఎన్నికల వ్యవస్థలో (ఫస్ట్ పాస్ట్ ది పోస్ట్ సిస్టం-ఎఫ్.పి.టి.పి) ప్రతి ఓటూ కీలకంగా భావించిన ప్రజాప్రతినిధులు అందుకోసం ఓటర్ల చుట్టూ తిరగటంతో ఓటునే స్థానికంగా చిన్నచిన్న, తాత్కాలిక అవసరాలకు సాధనంగా మాత్రమే ఓటర్లు వినియోగించుకోవటం మొదలైంది. నేతలు పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతున్నారు కాబట్టి తమ ఓటుకు ఏదోకటి ఇవ్వాలన్నట్టు వ్యవహరించే సంస్కృతి మొదలైంది. నేతలకు కూడా ఈ ఫార్ములా చాలా వాటంగా అనిపించింది. తాము అవినీతికి పాల్పడుతూ, సంక్షేమం పేరుతో పేదరికాన్ని శాశ్వతంగా కొనసాగించే విధానాలను అమలుచేస్తూ తాయిలాల్ని, ఉచితాల్ని, ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాలను పంచుతూ గెలవటం ఒక సౌకర్యవంతమైన సాంప్రదాయ ఫార్ములాగా మారింది. దేశరాజకీయ, ఆర్థిక, సామాజిక వ్యవస్థను భ్రష్టుపట్టించిన సాంప్రదాయ రాజకీయ నిర్మాణం ఈ ఫార్ములా. "అవినీతి + సంక్షేమం = అధికారం" అనే ఈ ఫార్ములాను గత కొన్నేళ్లలో పరాకాష్ఠకు తీసుకెళ్లి దేశవ్యాప్తంగా సాంప్రదాయ రాజకీయ (సా.రా) పార్టీలకు ఆదర్శవంతమైన రాష్ట్రంగా పేరుమోసింది ఆంధ్రప్రదేశ్.

ఇలా అటు నేతలు, ఇటు ప్రజలు చెరోదిక్కున సమస్యను పెంచి పోషిస్తూ సంక్షోభం దిశగా వెళ్తున్నారు తప్ప ఈ విషవలయాన్ని ఛేదించే పరిష్కారాల మీద దృష్టి పెట్టటం లేదు. పేదరికంలో వున్నవారు ఈ రాజకీయం ఇంతే, అవినీతిపరుల నేతల నుంచి, దక్కిందే చాలు అన్నట్టు ఓటును వృథా చేస్తుంటే, ఈ రాజకీయం కుళ్లిపోయింది, ఎవరో మహానుభావులు వస్తే తప్ప మార్పు తేవటం మన వల్ల కాదు అని రంధ్రాన్వేషణలు చేస్తూ చాలామంది ఆలోచనాపరులు, మధ్యతరగతి వారు ఎన్నికల ప్రక్రియ పట్ల బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తుంటే, అసలు ఈ వ్యవస్థే మంచిదికాదు, దీన్ని పూర్తిగా కూలదోసి మరో వ్యవస్థను తేవాలని మరికొందరు సీరియస్ ఆలోచనాపరులు భావిస్తున్నారు.

మనలో ఎవరు ఏ వర్గానికి చెందినా ప్రజలుగా మనందరం సమస్యలో భాగంగా ఉండకుండా పరిష్కారంలో భాగమవ్వాలంటే కొన్ని వాస్తవాల్ని గుర్తించాలి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఉన్న వ్యవస్థను పూర్తిగా కూలదోసి దాంతోసంబంధం లేకుండా కొత్త వ్యవస్థ వచ్చి విజయవంతమైన దాఖలాలు లేవు. ఏదోకరోజు హఠాత్తుగా వచ్చినట్టు కనిపించే మార్పు వెనక అంతకుముందు జరిగిన మంచిపరిణామాల క్రమమంతా ఉంటుంది. 99 పరుగుల తర్వాతే సెంచరీ వస్తుంది. నాటి ఫ్రెంచి మహావిప్లవం నుంచి ఇటీవలి అరబ్ ముట్టడింపుల వరకూ నిశితంగా, నిష్పాక్షికంగా పరిశీలిస్తే ఇదే సత్యం గోచరిస్తుంది. కాబట్టి గతంలో మన వ్యవస్థలోని మంచిని కొనసాగిస్తూ, వినియోగించుకుంటూనే నూతన వ్యవస్థల సృష్టి చేసుకోవాలి. ఇప్పుడున్న రాజకీయ వ్యవస్థను పూర్తిగా నేలమట్టం చేసేంతవరకూ మేం రాజకీయాలలో పాలుపంచుకోం అనే వాదన పూర్తిగా పలాయనవాదం. కుళ్లు రాజకీయాలను మార్చాలంటే మరింత మంచి రాజకీయాల్ని చేయటమొక్కటే మార్గం, అందులో భాగస్వాములు కావటమొక్కటే మార్గం. కుంటిసాకుల్ని పక్కనపెట్టి అందరం రాజకీయాల ప్రక్షాళనలో భాగస్వాములం కావాలి.

ముందుగా మనం పట్టించుకోవాల్సిన అంశం రాజకీయ పార్టీల నిర్మాణం గురించి. పార్టీల నిర్మాణంతో మనకు సంబంధంలేదనుకుంటూ రాజకీయ పార్టీలంటే ఎవరో ఒక

వ్యక్తి లేదా కొన్ని కుటుంబాల సొంత ఆస్తి అన్నట్టు వాటిని వారికే వదిలేస్తున్నాం. ఆ పార్టీల సభలకు, కార్యక్రమాలకు ఆర్భాటాలకు డబ్బు ఎక్కడ్నుంచి వస్తుదో కూడా మనం పట్టించుకోం. ఆహా, ఓహో అని బోలెడుమంది జనం వచ్చారు, పెద్దపార్టీ అని ఓట్లు గుద్దేస్తుంటాం. రాజకీయ పార్టీ నిర్మాణానికి, అధికారానికి, పాలనకు సంబంధం లేదనుకునే మెజారిటీ ప్రజల అవగాహనాలోపమే పార్టీలకదోపిడీ రాజకీయానికి ఇరుసుగా మారింది. పార్టీల్ని సొంత ఎస్టేట్‌లుగా చేసేకుని తమ కొడుకులకు, కూతుళ్లకు, అల్లుళ్లకు, బంధువులకు అప్పచెబుతున్నారు. ఆ పార్టీని కాపాడుకోవటానికనుగుణంగా విధానాల్ని రూపొందించుకుంటున్నారు, అధికారంలోకి వచ్చాక తమకు ఆస్తుల్ని చట్టవిరుద్ధంగా పెంచుకుంటున్నారు, నల్లడబ్బుతో పార్టీని పోషించుకుంటున్నారు, అధికారబలంతో అవినీతిసొమ్మును కాపాడుకుంటున్నారు. తమ పార్టీకి నల్లడబ్బు విరాళంగా ఇచ్చిన వారిని, అవినీతికి అండగా నిలవగల నేరచరితుల్ని, అక్రమ వ్యాపారవేత్తలని పార్టీలలో నియమించుకుంటున్నారు. ప్రజల తీర్పును పరిహసిస్తూ పార్టీల్ని ఫిరాయించటం, ఒక పార్టీ పతాకం మీద గెలిచిన సభ్యులతో సహా వెళ్లి మరో పార్టీలో విలీనమవటం యధేచ్ఛగా కొనసాగిస్తున్నారు.

నిజానికి రాజకీయ పార్టీలు సొంత ఆస్తులు కావు. అవి ప్రజల సొత్తు. అయినా, పార్టీలలో తమ వారిని నియమించుకునే, ఎంపికచేసుకునే అధికారం అసలా పార్టీలకు ఎలావచ్చిందంటే, మనం, ప్రజలం నిర్లక్ష్యంగా ఉండటం వల్లే. మనం బరాక్ ఒబామా గురించో, డేవిడ్ కామెరాన్ గురించో, ఏంజిలా మెర్కెల్ గురించో చాలా సందర్భాలలో ఆసక్తిగా ఉన్నతభావనతో మాట్లాడుకుంటుంటాం. కానీ అమెరికా, బ్రిటన్, జర్మనీలలోవారు అత్యున్నత పదవులలోకి రాకముందు వారి గురించి ఎవరికైనా తెలుసా? 2006 ప్రాంతం వరకూ అమెరికాలో ఒబామా ఎవరో పెద్దగా తెలియదు. చికాగోలో ఆయనకంటే నా పేరు ఎక్కువమందికి తెలుసు. అయితే ఎప్పుడైతే ఒక ప్రసంగంతో ఒబామా ఆలోచనాపటిమ, సామర్థ్యం వెల్లడైందో డెమోక్రాటిక్ పార్టీ ఆయనకు వేదికను అందించి చకచకా ఎదిగే అవకాశాన్ని కల్పించింది. చివరకు నల్లజాతీయుడైన ఆయన అగ్రరాజ్యాధినేత కాగలిగారు. అలాగే బ్రిటన్‌లో కామరాన్, జర్మనీలో మెర్కెల్. అలాంటి ఎదుగుదల సామాన్యప్రజలకు మనదేశంలోని ఏ జాతీయ, ప్రాంతీయ పార్టీ ద్వారానైనా సాధ్యమా? సామర్థ్యం, నిజాయతీగలవారు ఎవరైనా త్వరగా ఎదిగి దేశప్రగతికి ఉపయోగపడే ఎజెండాను అమలుచేయగలిగే అవకాశాన్ని పార్టీలు కల్పిస్తున్నాయా? లేదు. పార్టీల నిర్మాణం పెత్తందారీ ధోరణితో, నియంతృత్వ పోకడలతో ఉండబట్టే మనదేశంలో రాజకీయాలు భ్రష్టుపట్టిపోయాయి. కాబట్టి మంచి నేతలు రావాలంటే పార్టీలు ప్రజాస్వామ్యయుతంగా, ప్రజల ఆస్తిగా రూపుదిద్దుకోవాలి. లోక్‌సత్తా ఒక పార్టీగా రావటానికి ఇది కూడా ఒక బలమైన కారణం. లోక్‌సత్తా అనేది జేపీ ఆస్తి కాదు అని అనేకమార్లు ప్రకటించాను. రాష్ట్రంలో, దేశంలో సత్తా కలిగిన సామాన్యప్రజలకు వేదికగా లోక్‌సత్తా ఉపయోగపడుతోంది. మహిళలు, అణగారిన వర్గాలవారు ఎవరైనా తమ సామర్థ్యం మేర స్వేచ్ఛగా పార్టీ ద్వారా అత్యున్నతస్థాయికి ఎదిగే ప్రజాస్వామ్యయుత ఏర్పాట్లను పార్టీలో చేశాం. ఇప్పటివరకూ అవకాశాలు దక్కనివర్గాలు పోటీలో వెనకబడకుండా ఉండేందుకు వారికి పార్టీలో కొన్ని కీలకపదవులు విధిగా అందే ఏర్పాట్లు చేశాం. బహిరంగచర్చ ప్రమాణాలను పెంచుతూ, ప్రజల హక్కులను కాలరాయని రాజ్యాంగబద్ధ పోరాటవిధానాలతో నూతన రాజకీయ సంస్కృతిని పెంపొందించాం. చట్టపరమైన రిజర్వేషన్లతో సంబంధంలేకుండా అర్హులు ముందుకొస్తే మహిళలు, వెనకబడిన, అణగారినవర్గాలకు జనాభా నిష్పత్తికంటే కూడా ఎక్కువ ప్రాతినిధ్యం కల్పిస్తామని బహిరంగంగా ప్రకటించింది లోక్‌సత్తా. 2009 అసెంబ్లీ ఎన్నికలలో లోక్‌సత్తా ఎటువంటి కులరాజకీయాలు చేయకుండా పూర్తి ప్రజాస్వామ్య పద్ధతిలో టికెట్లను కేటాయించింది. పార్టీ తరుపున పోటీచేసిన ప్రతి ముగ్గురు అభ్యర్థులలో ఒకరు వెనకబడినవర్గాలకు చెందినవారు. దీన్నో ఘనకార్యంగా లోక్‌సత్తా ఏనాడూ బహిరంగంగా చాటింపువేసుకోలేదు. అలాగే ప్రజలకు లోక్‌సత్తా నుంచి మెరుగైన అభ్యర్థి లభించేందుకు అభ్యర్థి ఎంపికపై ఏకాభిప్రాయం లేని చోట ఓపెన్ ప్రైమరీని నిర్వహించాలన్న పార్టీ విధానాన్ని అనుసరించి, దేశచరిత్రలో మొదటిసారిగా పటాన్‌చెరువు అసెంబ్లీ నియోజకవర్గంలో ఇద్దరు అభ్యర్థుల మధ్య బహిరంగ ప్రాథమిక ఎన్నికల్ని ప్రజల మధ్య నిర్వహించాం. అందులో ఎక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థినే అక్కడ లోక్‌సత్తా అభ్యర్థిగా ప్రకటించాం. పటాన్‌చెరువులో ప్రయోగాత్మకంగా చేసిన ఓపెన్ ప్రైమరీని వీలున్నన్ని ఎక్కువచోట్ల నిర్వహిస్తూ అన్ని నియోజకవర్గాలకూ విస్తరించేందుకు లోక్‌సత్తా కృషి చేస్తోంది. ఈవేళ లోక్‌సత్తా భాషను దేశవ్యాప్తంగా అనేకమంది అనుకరిస్తున్నారు, లోక్‌సత్తా ఎజెండాలోని, రాజకీయ సంస్కృతిలోని అంశాలను ప్రాతిపదికగా చేసుకునే కొత్త పార్టీలు కూడా వస్తున్నాయి.

పార్టీలలో అంతర్గత ప్రజాస్వామ్యం ఉండేలా వ్యవస్థీకృత మార్పులకు ఇప్పటికైనా చర్యలు ప్రారంభంకావాలి. పార్టీ అధ్యక్షుడు, ఇతర పదవులలోనివారిని పార్టీ సభ్యులే రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నుకోవాలి. పార్టీ కోసం పనిచేసే సామర్థ్యంగలవారు ఎవరైనా, ఎంతటి సామాన్యులైనా పార్టీలో ఏ స్థాయిలోకైనా ఎదిగే అవకాశం ఉండాలి. అలాగే పార్టీలకు నల్లడబ్బు రాకుండా పార్టీలకిచ్చే విరాళాలను, నిధులను పూర్తివివరాలతో ప్రజల ముందుంచాలి. పార్టీలు నల్లడబ్బు జోలికిపోకుండా ఉండేందుకు వీలుగా పార్టీలకిచ్చే విరాళాలకు పన్నురాయితీ కల్పించేలా 2003లో జాతీయస్థాయిలో అన్ని పార్టీలనూ ఒప్పించి లోక్‌సత్తా ఒక ప్రామాణికచట్టాన్ని తీసుకొచ్చింది. కానీ ఆ చట్టాన్ని తూచ తప్పకుండా ఆచరిస్తున్నది లోక్‌సత్తా ఒక్కటే. తన ఆదాయవ్యయ వివరాలను ఏటా వెబ్‌సైట్‌లో ప్రపంచవ్యాప్తంగా అందరూ చూసేందుకు వీలుగా ఉంచిన తొలిపార్టీ భారతదేశంలో లోక్‌సత్తాయే. చివరికి జాతీయస్థాయిలో పెద్దపార్టీగా వున్న బీజేపీ కూడా ఆపని చేయలేకపోతోందని నిజాయతీకి పేరొందిన ఆ పార్టీ అగ్రనేత ఒకరు ఓ సందర్భంలో స్వయంగా ఒప్పుకున్నారు. కాబట్టి అంతర్గత ప్రజాస్వామ్యంతో, విరాళాలుగా తీసుకునే ప్రతి రూపాయికీ లెక్కచెప్పేరీతిలో, స్వయంప్రకాశం కలిగిన నేతలతో స్వయంపోషకంగా ఉండేరీతిలో పార్టీల్ని సుస్థిరంగా కొనసాగేరీతిలో నిర్మించి వాటిని ప్రజలకు వేదికలుగా అందించటం ఈవేళ తక్షణావసరం.

ఇక రెండోది, ఓటు హక్కు వినియోగంలో మనం పూర్తి బాధ్యతాయుతంగా వ్యవహరించటం. ఇంతకుముందే అనుకున్నట్టు ఓటును వదిలేయటం, దుర్వినియోగం చేయటం పలాయనవాదం, అవగాహనారాహిత్యం. వ్యక్తిగతంగా ఎవరి జీవితంలో వారే హీరోలు. కానీ ఉమ్మడి అవసరాల కోసం మనం తప్పనిసరిగా రాజకీయ వ్యవస్థను ఏర్పాటుచేసుకోవాలి. అందులో ప్రజాస్వామ్యమే మెరుగైనది, మనకున్న జనాభారీత్యా ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం అనివార్యం. పాస్టర్ నీమోలార్ చెప్పినట్టు "న్యాయం పొందాలన్న మనిషి తపన ప్రజాస్వామ్యాన్ని సాకారం చేస్తుంది. మనిషి బలహీనత ప్రజాస్వామ్యాన్ని అవసరంగా మారుస్తుంది. మనుషులందరూ అన్నివేళలా ఉత్తములే అయితే మనకు చట్టాలు, ప్రభుత్వాల అవసరమే ఉండదు. వారంతా అన్నివేళలా దుష్టులే అయితే ఎలాంటి చట్టాలూ, ప్రభుత్వాలూ పనిచేయవు. సమానత్వంతోపాటు సమర్థతకు, స్వేచ్ఛతోపాటు న్యాయానికి సావకాశం కల్పించే ప్రభుత్వ విధానం ప్రజాస్వామ్యమొక్కటే"

కానీ ప్రజాస్వామ్యం ద్వారా మెరుగైన ఫలితాలను సాధించుకునే బాధ్యత ప్రాథమికంగా ప్రజల చేతుల్లోనే ఉంటుంది. భావప్రకటనా స్వేచ్ఛ, ఓటుహక్కు రెండూ మనకు రాజ్యాంగం అందించిన గొప్ప ఆయుధాలు. వాటిని ఏమాత్రం దుర్వినియోగం చేసినా ఆ మేరకు మనమే మూల్యం చెల్లించాల్సి వస్తుంది. ఇప్పటిదాకా జరుగుతున్నదదే. ఈ పరిస్థితిని మార్చేందుకు ఓటును విధిగా వేయటం, సరైన అభ్యర్థికి, పార్టీకే వేయటం, చుట్టూవున్న వారు కూడా అలా ఓటును సక్రమంగా వినియోగించేలా చేయటం, బూత్‌స్థాయిలో అక్రమాలు జరగకుండా ఓటు పండగ సరైనరీతిలో సాగేందుకు వలంటీర్లుగా పనిచేయటం మనందరం ఓ బాధ్యతగా చేపట్టాలి. "ఎన్నికలు వాటంతటవే విప్లవం కావు. జనజీవితంలో విప్లవాత్మక మార్పుల్ని తేవటానికి అవి ఓ మంచి అవకాశం మాత్రమే" అని గుర్తించి మనం ఓటును వేయాలి. అందుకే, రాజకీయ పార్టీల నుంచి మనం ఆశించాల్సిన విషయాలపై స్పష్టత ఉండాలి. స్థానిక ప్రభుత్వాలు, రాష్ట్రస్థాయి ప్రభుత్వాలు, కేంద్రప్రభుత్వం నుంచి ఏమి అడగాలో మనకు కొంతైనా అవగాహన ఉండాలి. ప్రజల కోసం పార్టీలు ఉంటాయితప్ప పార్టీల కోసం ప్రజలు ఉండరు అని గుర్తించి, రాజకీయ పార్టీల జనాకర్షక పథకాలకు లొంగకుండా మనకు వాస్తవ అవసరాలకు, మన అభివృద్ధికి, మన సంతోషమయ జీవితానికి పార్టీల నుంచి ఏమి అడగాలి, వారు చెప్పేమాటలలో నిజమెంత తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని వ్యవహరించాలి. అలాగే ఒకరి ప్రయోజనాలు ఇంకొకరికి వ్యతిరేకం అనే రీతిలో ప్రజల మధ్య చిచ్చుపెట్టటం దిగజారుడు రాజకీయం అని బండగా గుర్తించాలి. ఒక్కోసారి పరస్పర విరుద్ధమైనా సరే, అందరి ప్రయోజనాలనూ సమన్వయం చేసే రాజకీయాన్ని ఎవరైతే తమ ఎజెండా ద్వారా చెబుతుంటారో అలాంటి వారి రాజకీయానికే మద్దతు పలకాలి. నిజాయతీని మనం ఓ గొప్ప, అరుదైన లక్షణంగా కాకుండా, కనీస అర్హతగా మనం భావించటం మొదలుపెడితే మనం రాజకీయాలలో అద్భుతమార్పుల్ని సాధించుకోగలం.

ముందుగా మనకు రోజువారీ పనులు సక్రమంగా జరిగేందుకు కావలసిన స్థానిక పాలన సక్రమంగా ఉందా, మనకపిల్లలకు సరైన విద్య అందుతోందా, సరైన వైద్యం, ఉపాధి నైపుణ్యాలు ఉన్నాయా, వ్యవసాయం లాభసాటిగా ఉందా, శాంతిభద్రతలు, చట్టబద్ధ పాలన ఉన్నాయా, స్థానిక అభివృద్ధి ఉందా– ఇలాంటివన్నీ ముందుగా ఆలోచించాలి. వాటికి ఆ పార్టీలు చెబుతున్న ఎజెండాలో ఎంత స్థానముందో చూడాలి.

ఆ ఎజెండాను అమలుచేసేందుకు ఆచరణాత్మకమైన విధానాలను తెలుసుకోవాలి. ఆ తర్వాత ఆ అంశాలను చెబుతున్న పార్టీల గత ఆచరణ ఎలాఉందో చూడాలి. వాటిలోని వ్యక్తుల గత చరిత్రను పరిగణలోకి తీసుకోవాలి. అప్పుడు ఓటు నిజాయతీగా, నిష్పాక్షికంగా సరైన అభ్యర్థికి/పార్టీకి ఓటువేయాలి.

మన అభివృద్ధికి, సుఖమయ జీవితానికి కావలసివి ఇచ్చాక, మనలో ఎవరికైనా కొన్ని రాయితీలు, ఉచితంగా ఇవ్వాల్సినవి తప్పనిసరిగా అవసరం ఉంటాయి కాబట్టి, అప్పుడు వాటి గురించి అడగాలి. కానీ చిట్టచివరన కొందరు అభాగ్యులకు ఇవ్వాల్సిన రాయితీల్ని, ఉచితాల్నే మొత్తం పరిపాలన అన్నట్టుగా పార్టీలు, ప్రభుత్వాలు వ్యవహరిస్తుంటే, మనం కూడా వాటిలో ఎవరు మెరుగు, గతంలో ఉన్నవారిని ఈసారి ఓడిద్దాం అనే ధోరణితో ఓటువేస్తుంటే ఇక మన జీవితాలు ఏం బాగుపడతాయి? మనలో చాలామంది ప్రయివేటు స్కూళ్లలో మంచిచదువు వస్తుందనే భ్రమలో అప్పులు చేసి మరీ పిల్లల్ని చదివిస్తున్నారు. అయితే వారిని అలాంటి చదువును పిల్లలకు ఉచితంగా ఇవ్వాలని ఎన్నికల సమయంలో పార్టీల్ని మనం ఎందుకు అడగటం లేదు? ప్రజలకు రాయితీల్ని కొనసాగించాల్సింది, పెంచాల్సింది పేదరికాన్ని నిర్మూలించే విద్య, ఆరోగ్యం, ఉపాధి నైపుణ్యాలు వంటి అంశాలలోనా? లేక పేదరికాన్ని కొనసాగించే తాత్కాలిక పథకాలలోనా? ఇటీవల రాష్ట్రంలోని కొన్ని ప్రధాన సాంప్రదాయ పార్టీల నేతలు పాదయాత్రలు, బాటలు వంటి కార్యక్రమాల్ని నిర్వహించటం పేరుతో ప్రజలలోకి వెళ్లి, ప్రజలకు ఏవో దానాలు చేస్తున్నట్టు, వరాలిస్తున్నట్టు మాట్లాడుతుంటే, ప్రజాస్వామ్యంలో ప్రభువులుగా ఉండాల్సిన ప్రజలు బిచ్చగాళ్లలా వారిని చేతులు జాచి వేడుకుంటుంటే, అంతకంటే ప్రజాస్వామ్యంలో విషాదం ఇంకేముంటుంది?

ఎప్పుడో సుమారు 30ఏళ్ల క్రితం ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేదలకు ప్రవేశపెట్టిన కిలో రూ.2 బియ్యం పథకంలో రేటు ఇంకా తగ్గించి కిలో రూ.1కి ఈవేళ్టికీ అందించాల్సి వస్తుందంటే, అవి పేదరికాన్ని పెంచే విధానమా? లేక తగ్గించే విధానమా? అని మనకు ఎందుకు సందేహం రావటం లేదు. రైతులకు తరచుగా రుణమాఫీలు చేస్తున్నా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారే, సమస్యకు రుణమాఫీలు కాకుండా ఇంకేదో పరిష్కారం ఉంది, రైతులకు పండించిన పంటకు రేటురాకుండా ప్రభుత్వాలే అణగదొక్కి మొసలికన్నీరు కారుస్తున్నాయి అని మనం ఎందుకు అర్థం చేసుకునేందుకు ప్రయత్నించటం లేదు. రైతుల పేరుతో ఇచ్చే రాయితీలకన్నా, రైతుల ఉత్పత్తులకు డిమాండ్ ఉన్నా ధరరాకుండా కృత్రిమంగా అణగదొక్కటం వల్ల వస్తున్న నష్టం రైతులకు ఎంతో ఎక్కువ. వినియోగదారుడు రూ.100 పెట్టి ఒక వ్యవసాయోత్పత్తిని కొంటే, అందులో రూ.35లోపే రైతులకు చేరుతోంది. కుళ్లిపోయే పంటల విషయంలోనైతే రైతులకు దక్కేది కేవలం రూ.12-15. ఈ మాటను ఆ పార్టీలు ఇప్పటిదాకా చెప్పకుండా అటు రైతులను, ఇటు వినియోగదారులను ఇద్దరినీ మోసం చేస్తున్నాయి. అనుచితంగా, రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధంగా కలర్‌టీవీలు వంటివి కూడా ఉచితంగా ఇచ్చేస్తున్నారు. రేపు ఇంటింటికీ కొంత బంగారం, కొన్ని బ్రాందీసీసాల్ని కూడా పంచుతారేమో. స్థానిక ప్రభుత్వాలకు ఎందుకు నిధులు, అధికారాలు లేవని అడగలేకపోతున్నాం. చివరికి పెనుసంక్షోభంలో ఉన్న రైతులు, కౌలుదారులు కూడా అమాయకంగా పార్టీల వలలో చిక్కి కులం, మతం, ప్రాంతం, పార్టీ పేరుతో చీలిపోయి తమ కళ్లు తామే పొడుచుకుంటున్నారు. ఇలా ప్రతివర్గం వారూ రాజకీయ పార్టీల ఓటుబ్యాంకు రాజకీయాలలో చిక్కుకుని ఓటును వృధా చేసుకుంటున్నారు. ఉన్నకొద్దీ నిరాశలో కూరుకుపోతున్నారు. అలాగే రిజర్వేషన్ల పేరుతో మంత్రి కొడుకుకో, కలెక్టర్ కూతురికో, వారి బంధువులకో మేలుజరుగుతోంది తప్ప అణగారినవర్గాలలో కోట్లాదిమంది జీవితాలు మెరుగుపడటం లేదు. ఆ లబ్ధి పొందినవాళ్లు మళ్లీ పెత్తందారీ వర్గాల ఆర్భాటపు సంస్కృతిని వంటపట్టించుకుని దోపిడీ రాజకీయంలో భాగమవుతున్నారు. అందుకే కొందరికే లబ్ధి కాకుండా, అణగారినవర్గాలలోని వారందరి ఎదుగుదలకు ఏం చేయాలి అనే చర్చ ఎన్నికల సమయంలో మనం ఎందుకు తేలేకపోతున్నాం? ఇలా ప్రతి విధానాన్నీ, మన జీవితాన్ని ప్రభావితం చేసే అంశాలను గుర్తించి వాటికి సంబంధించిన ప్రతి విధానాన్నీ క్షుణ్ణంగా అర్థం చేసుకుని, వాటిని అమలుచేయగలవారిని ఎన్నుకుంటే మనం అనుకున్న ఫలితాల్ని ఎన్నికల నుంచి, ప్రాతినిధ్య వ్యవస్థనుంచి సాధించగలుగుతాం. అలాకాకుండా ఏదోగాలివాటంగా ఓటు వేస్తుంటే, ఓటు లాంటి కీలకమైన ఆయుధం చేతులో ఉన్నా మెరుగైన ఫలితాలను ఎలా సాధించగలం?

ఎలక్ట్రానిక్ వోటింగ్ యంత్రాల (ఈవీఎం) ద్వారా చేసిన ప్రయత్నం వల్ల రిగ్గింగ్, కౌటింగ్‌లో ఆలస్యాలు వంటి సమస్యలకు చాలామేరకు తెరపడింది. ఈ సాంకేతిక పరిజ్ఞాన వినియోగాన్ని ఇంకా మెరుగుపరిచి పారదర్శకం చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది. అయితే ఇక్కడ అన్నిటికంటే

కీలకమైనది, మనం ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాల్సింది ఓటరు జాబితాలు సక్రమంగా ఉండేలా చూసుకోవటం. ఓటర్ల జాబితాలో ప్రజాస్వామ్యం గల్లంతవకూడదు. ఓటర్ల జాబితా ప్రక్షాళనకు లోక్‌సత్తా ఇటు ఆంధ్రప్రదేశ్‌లోను, అటు జాతీయస్థాయిలోనూ పెద్ద కృషి చేసింది. లోక్‌సత్తా ప్రజలలో చైతన్యం తేవటంతోపాటు అందుకు తగిన సంస్థాగత ఏర్పాట్లకు చేసిన ప్రయత్నం వల్ల ఓటర్ల జాబితాలో తప్పులు గణనీయంగా తగ్గాయి. అదికాకుండా, అందరికీ అందుబాటులో పోస్టాఫీసులలో ఏడాది పొడవునా ఓటరు నమోదు, జాబితాల సవరణకు లోక్‌సత్తా గట్టి ప్రయత్నం చేసి సూత్రప్రాయంగా సాధించింది. దీన్ని ఇంకా పటిష్టపరచాల్సి ఉంది.

ఇక మూడోది, ఎన్నికల వ్యవస్థలో మార్పు. మనం వ్యక్తిగతంగా ఓటును సద్వినియోగం చేసుకోవటంతోపాటు దాన్నుంచి మనం ఆశిస్తున్న సమష్టి ఫలితాన్ని అత్యధిక స్థాయిలో సాధించుకోవటం కోసం ఇప్పుడున్న మన ఎన్నికల వ్యవస్థలో కూడా మార్పు తెచ్చుకోవాల్సి ఉంది. మనకు ఇప్పుడున్నటువంటి, ఒక్క ఓటు ఎక్కువ వచ్చినా గెలిచినట్టే అనే ఎఫ్.పి.టి.పి (ఫస్ట్ పాస్ట్ ది పోస్ట్ సిస్టం) ఎన్నికల వ్యవస్థను మార్చి, ఓట్ల శాతానికి తగ్గ సీట్లు అనే దామాషా ఎన్నికల వ్యవస్థను మనం ఏర్పాటు చేసుకుంటే, ఓటర్లు కూడా ఒత్తిడి లేకుండా మంచి పార్టీకి, అభ్యర్థులకు ఓటువేయగలుగుతారు.

1947 నుంచి మూడు దశల రాజకీయాలను గమనించవచ్చు. మొదటిదశ (1947-67)లో జాతి నిర్మాణం, కాంగ్రెస్ ఆధిపత్యానికి సవాళ్లు, ప్రత్యామ్నాయాలు గమనించవచ్చు. మూడవదశ (1989-2000)లో అన్ని రాష్ట్రాలలోనూ, కేంద్రంలోనూ అధికారం కోసం తీవ్రమైన పోటీ నెలకొన్నది. ఇప్పుడు మనం నాల్గవ దశలోకి ప్రవేశిస్తున్నాం. ఆగ్రహం, నిరుత్సాహం, రాజకీయాలంటే ఈసడింపు, నిర్వేదం, సువ్యవస్థీకృతమైన రాజకీయ పార్టీలను నిరాకరించటం, విభేదాలు, మొదటి నుంచి కొనసాగుతున్న వ్యత్యాసాలు, విచ్చలవిడి అవినీతి, సవాళ్లను ఎదుర్కోవటంలో అంతకంతకు పెరిగిపోతున్న అసమర్థత, ప్రజలతోనూ నిజాయతీగా సంప్రదించలేకపోవటం, శక్తి ఉడిగిపోవటం, అడ్డూఆపూలేని జనాకర్షక తాత్కాలిక పథకాలు ఈ నాల్గవ దశ ప్రధాన లక్షణాలు.

ఎన్నికలను వరుసగా చూస్తుంటే, ఓటర్లు ఏదోకస్థాయిలో పరిణితిని చూపుతున్నారని అర్థమవుతుంది. తప్పుచేసినవారికి బుద్ధిచెప్పేలా తీర్పుల్ని ఇస్తున్నారుగానీ, ఆ సాంప్రదాయ పార్టీలన్నీ ఒకేతానులో గుడ్డలని, అందులోని నాయకులంతా ఒక ఊబిలో కూరుకుపోయివున్నారని, వాటిలో ఏపార్టీకి ఓటువేసినా పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టేనని, మురిగిపోయినట్టేనని గుర్తించి ప్రత్యామ్నాయం దిశగా ప్రజలు బలంగా కదలటంలా. జాతీయస్థాయిలో కాంగ్రెస్‌కు, బీజేపీకి తేడా ఏమిటి? వివిధ రాష్ట్రాలలోని పార్టీల మధ్య కూడా పేర్లు తప్ప ఏం తేడా ఉంటోంది? చాలా సందర్భాలలో నేతలు కూడా ఒకటే. అటు నుంచి ఇటు మారుతూంటారు. అర్థంతర ఎన్నికలు, ఉపఎన్నికలు, ఫిరాయింపులు జరుగుతున్నా ఓటరు ఏం చేయలేని పరిస్థితి నెలకొంది. పెద్ద రాక్షసుడికి బదులు చిన్న రాక్షసుడు అనే సూత్రంతో గతిలేక ముక్కుమూసుకుని ఆ పనులకు పాల్పడ్డవారికే తిరిగి ఓటు వేస్తున్నారు.

మనం అమలుచేస్తున్న మొదట గీత దాటినవాడే విజేత అనే వ్యవస్థలో ప్రతి నియోజకవర్గంలో నామమాత్రపు ఓట్లకు విజయంలో ప్రాధాన్యం ఉండటం వల్లే సుడిగుండంలో కూరుకుపోతున్నాం. ఇది అవినీతిని, పేదరికాన్ని శాశ్వతంగా కొనసాగించే రాజకీయాన్ని ప్రోత్సహించేలా ఉంది. ఈ ఎఫ్.పి.టి.పి విధానంలో అభ్యర్థికి వచ్చిన మొత్తం ఓట్లకుగానీ, పార్టీకి వచ్చిన మొత్తం ఓట్లకు గానీ ఎలాంటి ప్రాధాన్యత లేదు. కావాల్సిందల్లా, ప్రత్యర్థికన్నా కనీసం ఒక్క ఓటైనా అధికంగా సంపాదించటం. ఒక్క ఓటు ఎక్కువ అంటే విజయమే. ఒక్క ఓటు తక్కువ అంటే అపజయమే. ఈ విధానంలో రెండో బహుమతి లేదు. అందువల్ల అభ్యర్థి విజయం సాధించాలంటే నామమాత్రమపు ఓట్లు రాబట్టటానికి ఓటర్లను ఆకట్టుకోవటానికి అవినీతి అపారంగా వున్న పేదదేశంలో నామమాత్రపు ఓటర్లను ఆకట్టుకోవటానికి ఓట్లను కొనకతప్పదు. ఎక్కువ ఓట్లు సాధించినవారే విజేత అనే విధానంలో ఓటర్లు అరుదుగానే ఉత్తమ అభ్యర్థిని ఎన్నుకుంటారు. ఓటర్లు తమ అంచనాలో కనిష్ఠ అవకాశం అన్న భయం ఉంటుంది. కనక రెండవ నాసిరకం పార్టీని ఎన్నుకుంటారు. మెరుగైన అభ్యర్థులు, పార్టీలు అందుబాటులో ఉన్నప్పటికీ ఓటర్లు తమ ఓటు వృధా కాకూడదనుకుంటారు. ఎవరు ఎక్కువ ఓట్లు సాధిస్తే వారే విజేత అనే విధానంలో ఇద్దరు ప్రధానమైన అభ్యర్థులకు, రెండు ప్రధాన పార్టీలకు మాత్రమే ప్రాధాన్యం ఉంటుంది. అందువల్ల అందరూ నామమాత్రపు ఓట్లను రాబట్టటానికి ప్రయత్నం చేస్తారు. ఎవరు గెలిచినా వారు అదే పద్ధతి అనుసరిస్తారు. ఎన్నికల తర్వాత అందుకే మౌలికమైన మార్పు ఏమీ ఉండదు. డబ్బు ప్రలోభానికి లంగని చాలామంది ఓటర్లు ఎన్నికలకు దూరంగా ఉంటారు. ఎవరు ఎక్కువ ఓట్లు సాధిస్తే వారే విజేత అన్న విధానంలో

సాధారణంగా ఓటింగ్ శాతం దామాషా పద్ధతికన్నా 10-15శాతం తక్కువగా ఉంటుంది. అభ్యర్థులు ఓట్లు కొనటం గనక మానేస్తే చాలా నియోజకవర్గాలలో ఓట్ల శాతం 60కాకుండా 40శాతానికి పడిపోతుంది.

ఈవేళ దేశంలో ఉన్న పరిస్థితులలో ఎవరు ఎక్కువ ఓట్లు సాధిస్తే వారే విజేత అనే విధానంలో రాజకీయపార్టీలు అత్యంత ఉత్తమ అభ్యర్థులను పోటీచేయించరు. ఏదోరకంగా నామమాత్రపు ఓట్లను రాబట్టగలిగే అభ్యర్థులను మాత్రమే పోటీచేయిస్తారు. ఓట్లు కొనడం కోసం అపారంగా డబ్బు ఖర్చు పెట్టగలిగేవారు (కొన్ని రాష్ట్రాలలో ఒక్కో ఎమ్మెల్యే రూ. 5 నుంచి 10కోట్లు దాకా ఖర్చుపెడుతున్నారు) లేదా ఆ నియోజకవర్గంలో ఆధిపత్యంలో ఉన్న కులానికి నాయకుడిగా ఎదిగినవారు, లేదా కండబలం చూపించగలిగిన నేరస్థులు, డబ్బు, కులబలం చూపించగలిగినవారు అన్ని రాజకీయ పార్టీలకు కూడా అధికారం కోసం పోటీపడేటప్పుడు మెరుగైన అవకాశాలున్న అభ్యర్థులుగా కనిపిస్తారు. పరిస్థితులను చక్కదిద్దాలన్న తీవ్రమైన సంకల్పం ఉన్న నాయకులు కూడా అధికారం, పలుకుబడి సంపాదించాలంటే అలాంటి అభ్యర్థులనే ఎంపిక చేయకతప్పదు.

రాజకీయాలలో విజయం, మార్పునకు గల అవకాశాలను పునర్నిర్వచించటం కోసం, మన నాయకులను ఎన్నుకోవటానికి భిన్నమైన పద్ధతి అనుసరించటం కోసం దామాషా ఎన్నికల పద్ధతిని మనం పరిగణలోకి తీసుకోవాలి. ఏఎన్నికల వ్యవస్థా సంపూర్ణంగా లోపరహితమైంది కాదు. నిర్దిష్టమైన సందర్భంలో ఆచరణాత్మకమైన, ఆమోదయోగ్యమైన సమాధానాల కోసం అన్వేషించాలి. రాజకీయ నాయకులను ఈనడిస్తూ ప్రజాజీవనానికి దూరంగా ఉండటం కన్నా ఎన్నికల వ్యవస్థ మీద దృష్టి కేంద్రీకరించటం మంచిది. ఓట్లు కొనటం అవసరంలేని నిజాయతీతో కూడిన రాజకీయాలు మనగలిగే, రాగద్వేషాలకన్నా విధానాలు, ఆలోచనలకు ప్రాధాన్యం ఉండే, నిజాయతీపరులు, ప్రయోజనకరంగా ఉండే పౌరులు ఎన్నిక కాగలిగే, విషవలయంలో చిన్నచిన్న రాజకీయాలను, అవినీతిని అంతమొందించే ఎన్నికల వ్యవస్థను చట్టబద్ధంగా రూపొందించుకోగలగాలి. ఒక పార్టీకి రాష్ట్రాలవారీగా అది సంపాదించగలిగే సోట్లను బట్టి చట్టసభలో సీట్లు వచ్చే దామాషా వ్యవస్థను అనుసరించగలిగితే మన రాజకీయాలలో, ఫలితాలలో సమూలమైన మార్పులు సాధ్యం అవుతాయి.

అలాంటి దామాషా పద్ధతి ఎన్నికల వ్యవస్థలో ఒక నియోజకవర్గంలో సీట్లు సంపాదించటానికి తిమ్మినిబమ్మిని చేసైనా నామమాత్రపు ఓట్లను సంపాదించాల్సిన అవసరం ఉండదు. ప్రతి రాజకీయపార్టీ ఒక్కో రాష్ట్రంలో సంపాదించగలిగే ఓట్లను బట్టి లోక్‌సభలో, శాసనసభలో ఆ దామాషా ప్రకారం సీట్లు సంపాదించగలుగుతుంది. పార్టీ ప్రతిష్ఠను పెంచుకోవటం కోసం మరికొన్ని ఓట్లను ఒక నియోజకవర్గంలో కొనటానికి అంత ప్రాధాన్యం ఉండదు కాబట్టి ఓట్లు కొనడం వృథా అవుతుంది. రాజకీయ పార్టీలు ప్రజాజీవనాన్ని సుసంపన్నం చేసి ఎన్నికల ద్వారా సమకూరే ప్రయోజనాలను పెంపొందించగలిగే అర్హులైన, ఉదాత్తులైన అభ్యర్థులనే పోటీకి దింపగలుతుగుతాయి. ఇప్పుడైతే అలాంటివారిని రాజ్యసభకు మాత్రమే నామినేట్ చేయగలం. ఎన్నికలలో నిలదొక్కుకోవడానికి రాజకీయ పార్టీలు అపవిత్రమైన రాజీలూ కుదుర్చుకోవాల్సిన అవసరం ఉండదు. తమ దృక్పథం, విధానాల ఆధారంగా పార్టీలు నిజాయతీగా ఓట్లు అడగవచ్చు. అవినీతిపరులు, నిర్వేదంలో కూరుకుపోయిన రాజకీయ నాయకుల స్థానంలో నిజాయతీపరులు, సమర్థులు అయిన నాయకులు వస్తారు. వారికి సమాజంపై విశాలమైన దృక్పథం ఉంటుంది. స్వాతంత్ర్యపోరాటంలో పాల్గన్న నాయకులు వంటి నేతలు యువతరాలనుంచి వచ్చి నవభారతంలో విశ్వాసాన్ని పెంచుకోగలుగుతారు. నిర్వేదనకు, నిరాశకు గురైన పౌరులు అనేకమంది పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఎన్నికలలో పాల్గన గలుగుతారు. ప్రజాస్వామిక పునరుజ్జీవనం సాధ్యమవుతుంది. 2004లో అస్థిరపరిస్థితుల మధ్య అధికారంలోకి వచ్చిన యూపీయే ప్రభుత్వం ఆనాడు దామాషా ఎన్నికల పద్ధతి వైపు మొగ్గుచూపిందిగానీ, మిత్రపక్షాలు ముందుకురాకపోవటంతో అప్పట్లో లోక్‌సత్తా చేసిన ఆ ప్రయత్నం వెంట్రుకవాసిలో విఫలమైంది. ప్రధాన జాతీయపార్టీలు సంక్షోభంలో కూరుకుపోతున్నాయి కాబట్టి ప్రస్తుతమున్న పరిస్థితులలో దామాషా ఎన్నికల పద్ధతిని తెచ్చేదిశగా అనుకూల పరిస్థితులు కూడా నెలకొన్నాయి.

**దామాషా ఎన్నికల పద్ధతికి సంబంధించిన మరికొన్ని వివరాలు సంక్షిప్తంగా...**

- దామాషా ఎన్నికల పద్ధతి మెరుగైంది. ఎక్కువ ప్రాతినిధ్య స్వభావం కలిగింది కావటంతో పాటు ఈ విధానం ఎన్నికల వ్యయాన్ని తగ్గిస్తుంది. ధనబలాన్ని, కండబలాన్ని ఉపయోగించే అవకాశాన్ని కొంతమేర కట్టడిచేయగలుగుతుంది. ఉప ఎన్నికలను కూడా నివారించవచ్చు. దీనివల్ల సమర్థులు,

నిజాయతీపరులు ఎన్నికల రాజకీయాలలో చురుకుగా పాల్గొనగలుగుతారు. అణగారిన, బలహీనవర్గాలకు కూడా రాజకీయ ప్రాతినిధ్యానికి మంచి అవకాశం ఏర్పడుతుంది.

- అత్యధిక దేశాలు ఈ దామాషా పద్ధతినే అనుసరిస్తున్నాయి. జర్మనీ, ఫ్రాన్స్, ఆసియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బ్రెజిల్, రష్యాసహా చాలా దేశాలు వివిధ తేడాలతో దామాషా పద్ధతినే అనుసరిస్తున్నాయి. మరికొన్ని దేశాలు దామాషా పద్ధతిని, ఎఫ్‌పిటిపి పద్ధతిని కలిపి అమలుచేస్తున్నాయి.

- దామాషా పద్ధతి వల్ల పార్లమెంటులో తమ బలం తగ్గుతుందని, తద్వారా తమ రాజకీయపలుకుబడి తగ్గుతుందని ప్రాంతీయ పార్టీలు భయపడుతున్నాయి. ఈ వ్యవస్థ సంక్లిష్టమైనదని, అస్థిరతకు దారితీస్తుందని జాతీయ పార్టీలు భావిస్తున్నాయి. అయితే ఈవేళ దాదాపు అన్ని పెద్దరాష్ట్రాలలో ప్రధాన జాతీయపార్టీలైన కాంగ్రెస్, బీజేపీల బలం క్షీణిస్తున్న నేపథ్యంలో ఆ పార్టీలు కూడా దామాషా ఎన్నికల పద్ధతి గురించి ఆలోచించకతప్పని పరిస్థితి ఏర్పడింది.

- ఎవరు ఎక్కువ ఓట్లు సాధిస్తే వారే విజేతలు అన్న విధానాన్నే అనుసరించాలని భారత రాజ్యాంగంలోఎక్కడా నిర్దేశించలేదు. చేయవలసిందల్లా ప్రజాప్రాతినిధ్య చట్టంలో దానికి అనుగుణమైన సవరణ చేస్తే చాలు, మనం దామాషా ఎన్నికల వ్యవస్థను తెచ్చుకోవచ్చు. రాజ్యాంగం నిర్దేశించేదల్లా, ప్రభుత్వం ఉమ్మడిగా పార్లమెంటుకు జవాబుదారీగా ఉండాలని, లోక్‌సభ అభ్యర్థులను ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకోవాలని.

- 2004, 2009లో ఎన్నికలలో యూపీయే 40శాతంకన్నా తక్కువ ఓట్లు సంపాదించింది. మరోరకంగా చెప్పాలంటే, అత్యధిక సంఖ్యాక ఓటర్లు- 60శాతం కన్నా ఎక్కువమంది యూపీయేకు అనుకూలంగా లేరు. కానీ ఎఫ్.పి.టి.పి పద్ధతి వల్ల యూపీయే మెజారిటీ సాధించగలిగింది. 2009 ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్‌లో 5,78,92,259 మంది ఓటర్లకు గాను 4,20,58,446 మంది ఓటు వేశారు. అంటే రాష్ట్ర శాసనసభ వీరందరికీ ప్రాతినిధ్యం వహించేదిగా ఉండాలి. కానీ అసెంబ్లీలో గెలిచిన 294మంది అభ్యర్థులకీ వచ్చిన ఓట్లు కేవలం 1,72,43,593 మాత్రమే. వేసిన ఓట్లలో కేవలం 40శాతానికి మాత్రమే రాష్ట్ర శాసనసభ ప్రాతినిధ్యం వహిస్తున్నది. ఓటు వేసిన మిగిలిన 60శాతం ఓట్లకు, అంటే, 2,48,14,853 మంది ఓట్లకు ప్రాతినిధ్యం లభించలేదు. ఇవి ఓడిన అభ్యర్థుల ఓట్లు. నియోజకవర్గం స్థాయిలోనే అవి మురిగిపోయాయి. చట్టసభలు రానురాను ప్రజల విశ్వాసాన్ని కోల్పోవటానికి, ఓటు వేసినా చట్టసభలో ఈరకంగా ప్రాతినిధ్యం లేకపోవటం కూడా ఒక కారణం. ఇదే దామాషా పద్ధతి ఎన్నికలలోనైతే పార్టీలకు వచ్చిన ఓట్ల శాతం ఆధారంగా పార్టీలకు సీట్లు దక్కేవి. వేసిన ప్రతి ఓటుకీ ప్రాతినిధ్యం లభించేంది. అప్పుడు చట్టసభలో బలాబలాలు వేరుగా ఉండేవి.

- ప్రజలకు ఎంపికచేసుకోవటానికి రెండే మార్గాలు (రెండు పార్టీలు లేదా ఇద్దరు అభ్యర్థులు) ఉంటే ఎఫ్.పి.టి.పి విధానం ప్రజాభీష్టాన్ని ప్రతిబింబించగలుగుతుంది. ఉదాహరణకు బ్రిటన్‌లోలాగా. కానీ ఎంపిక చేసుకోవటానికి అనేకమార్గాలు ఉన్నప్పుడు ఫలితాలు గందరగోళంగా, అవకతవకగా ఉంటాయి. ఎన్నికైన చట్టసభకు పూర్తి ప్రాతినిధ్య స్వభావం ఉండదు.

పార్టీల విషయంలో, ఓటు వినియోగంలో, ఎన్నికల వ్యవస్థలో ఈ దిద్దుబాట్లతోపాటు స్థానిక ప్రభుత్వాలకు వాస్తవిక అధికారాలను, వనరుల్ని బదలాయించి పటిష్ఠమైన మూడో అంచె సమాఖ్య వ్యవస్థను రూపొందించగలిగితే మన ప్రజాస్వామ్యం పరిణతి చెందుతుంది. కొత్త ఆలోచనలు కలిగిన సృజనాత్మకమైన, సమర్థవంతమైన నాయకులు ఎక్కడికక్కడ తయారవుతారు. తమ ఓటుకు ప్రజాశ్రేయస్సుకి మధ్య ఉన్న లంకెను ప్రజలు గుర్తించగలుగుతారు. ఎన్నికైన వ్యక్తి వాస్తవికంగా భిన్నమైన రీతిలో వ్యవహరించటం మొదలుపెడతాడు కాబట్టి పన్నులు, వనరులు ఎలా వినియోగిస్తున్నారో స్పష్టంగా కనిపిస్తూ ఉంటుంది. సేవలు మెరుగుపడుతుండటం ప్రజలు చూడగలుగుతారు. అధికారం జవాబుదారీతనంతో ముడిపడి ఉంటుంది. పనిచేయకపోవటానికి కుంటి సాకులు చెప్పే అవకాశం ఉండదు. ప్రజల జీవితాల్ని మెరుగుపరిచే మార్పును సాధించి చూపించగలిగేవారికి మాత్రమే అధికారం దక్కుతుంది.

గ్లాడ్‌స్టన్ ప్రశస్తంగా చెప్పినట్టు, మంచిని చేయటం సులభతరం చేసి, చెడును చేయటం కష్టతరం చేయటమే ప్రభుత్వ బాధ్యత. అలాంటి ప్రభుత్వాన్ని, సుపరిపాలనావ్యవస్థను మనం ఏర్పరుచుకోవటానికి తగిన రాజకీయ, ఎన్నికల ప్రక్షాళనకు మీ పోరాటంలో మీకు ఈ భవిష్యత్ భారతం వ్యాసాలు బహుముఖంగా ఉపయోగపడతాయి. ■



# మార్పుకోసం పని చేయాలి

## యువ ఓటర్ల ముఖాముఖిలో డా॥ జయప్రకాష్ నారాయణ్

దేశంలో, రాష్ట్రంలో మంచి రాజకీయ వ్యవస్థ నిర్మాణం కావాలంటే పార్లమెంట్, అసెంబ్లీలో గొంతు వినిపించేందుకు లోక్‌సత్తా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి జయప్రకాష్ నారాయణ్ అన్నారు. ఓటర్లతో ముఖాముఖి కార్యక్రమాన్ని హైదరాబాద్ ఎల్‌బీనగర్‌లోని సితార హోటల్‌లో జేపీ నిర్వహించారు. ఓటర్లు అడిగిన ప్రశ్నలకు జేపీతో పాటు ఎల్‌బీనగర్ అభ్యర్థి దోసపాటి రాము సమాధానాలు చెప్పారు. ఈ సందర్భంగా జేపీ మాట్లాడుతూ....రాష్ట్రం నలుమూలల నుంచి లోక్‌సత్తాకు మంచి స్పందన లభిస్తోందన్నారు. ఎవరూ నిరాశకు గురి కాకుండా రాజకీయాల్లో మార్పుకోసం పని చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం లేకుండా పారదర్శకత పాటించేలా కృషి చేస్తామన్నారు. నిజాయితీ, చిత్తశుద్ధితో ప్రజలకు సేవ చేయటమే లోక్‌సత్తా పార్టీ విధానమన్నారు. కార్యక్రమంలో జిన్నేపల్లి శ్రీనివాస్‌రెడ్డి, వేమిరెడ్డి విజయేందర్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, దేవీప్రసాద్, పట్నాయక్, రాందాస్ పాల్గొన్నారు.

### ఓటర్ల ప్రశ్నలకు... జేపీ సమాధానాలు...

**జయచంద్ర :** దేశంలో నిరుద్యోగం పెరుగుతోంది. చదువుకున్నవారు ఉన్నా.. ఉద్యోగ అవకాశాలు లేవు. ఇక రాజకీయ పార్టీలు ఉచితం పేరుతో హామీలిస్తున్నారు. వారికే ప్రజలు ఓట్లేస్తున్నారు. దీనిపై మీ స్పందనేంటీ?

**జేపీ :** దేశంలో ప్రతి ఏటా కోటి ఉద్యోగాలు సృష్టిస్తే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదు. అప్పుడే మనం దేశం అభివృద్ధి చెందుతుంది. దేశ నిర్మాణంలో కీలకమైన విద్య, వైద్యం ఉచితమంటే ప్రమాదం లేదు. కానీ రాజకీయ పార్టీలు తాత్కాలిక ప్రయోజనాలకోసం స్వార్థంతో హామీలిస్తున్నాయి. వారి మాటలకు జనం మోసపోవద్దు.



**అఖిల్ :** సమాజంలో ప్రతి రంగంలో కులం ప్రభావం ఎక్కువగా ఉంటోంది. మీరేమంటారు....?

**జేపీ :** కులం నిర్మూలన ఒక్కసారిగా జరగదు. క్రమక్రమంగా పోవాల్సిందే. మీరంతా (యువత) నచ్చిన అమ్మాయిని, నచ్చిన అబ్బాయిని కులం విషయం పట్టించుకోకుండా పెళ్లి చేసుకోండి. అప్పుడే కుల ప్రభావం తగ్గుతోంది.

**నాగేశ్వరరావు :** ఈవీఎంల్లో లోపాలు ఉన్నాయని, అక్రమాలు చోటుచేసుకోవచ్చన్న అనుమానాలున్నాయి. వేలిముద్రల ఆధారంగా ఓట్లు వేసేలా చేస్తే.... దొంగ ఓట్లు వేయటానికి ఆస్కారం ఉండదు కదా...?

**జేపీ :** ఈవీఎం ద్వారా అక్రమాలు జరిగినట్లుగా ఇప్పటి వరకు ఎలాంటి ఆధారాలు లేవు.

**రాజశేఖర్ :** డబ్బులతో ఓట్లు కొనే రాజకీయాలు ప్రస్తుతం నడుస్తున్నాయి కదా... పరిష్కారం ఎలా...?

**జేపీ :** నేరుగా అభ్యర్థులు కాకుండా పార్టీ గుర్తుపై ఎన్నికలు (దామాషా పద్ధతిలో) జరగాలి. అప్పుడే ఓటర్లను ప్రలోభపెట్టే అవకాశాలు తగ్గుతాయి. నేను పార్లమెంట్‌లో ప్రవేశిస్తే... ఎన్నికల వ్యవస్థ మార్పునకు కృషి చేస్తా. ఇక డబ్బులు తీసుకోకుండా ఓటు వేయటం మల్కాజ్‌గిరి నుంచి మొదలవ్వాలి.

**సుష్మ :** మీకూ... చంద్రబాబుకు తేడా ఏమిటి...?

**జేపీ :** చంద్రబాబు, కేసీఆర్, జగన్ ఎవరైనా... వారి లక్ష్యం తక్షణం అధికారంలోకి రావటం కానీ నేను నా కోసం ఎన్నికల్లో గెలవాలనుకోవటం లేదు. చట్ట సభల్లో అడుగుపెట్టి దేశాభివృద్ధికి, మంచి రాజకీయ వ్యవస్థను నిర్మించాలన్నది లక్ష్యం.

**అభిరాం :** మద్యం వల్ల మహిళలపై హత్యాచారాలు పెరుగుతున్నాయి. నేరప్రవృత్తి విపరీతంగా పెరుగుతోంది దీనిపై ఎలాంటి చర్యలు చేపడ్తారు?

**జేపీ :** మద్యం వల్ల ప్రభుత్వానికి రూ. 20 వేల కోట్లు వస్తుండడంతో చర్యలు తీసుకోవడం లేదు. దీనిపై లోక్‌సత్తా కఠినమైన చర్యలు తీసుకుంటుంది.

**మహమ్మద్ ఆలీఖాన్ :** నల్గొండ ఫ్లోరైడ్ సమస్యలకు పరిష్కారం ఏమిటి?

**జేపీ :** రాష్ట్రంలో మిగులు నదీ జలాల్ని శుద్ధిచేసి తాగునీటికి కేటాయిస్తే ఇలాంటి సమస్యలుండవు.

**రమేష్ :** వైద్యునిగా ఏ సేవలందించకుండానే ఐఏఎస్‌కు వచ్చారు. రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చారు. ఇక్కడ ఎలాంటి సేవ చేస్తారు?

**జేపీ :** ఆటో, కారు, రైలు, విమానం... ఇలా ఏ ప్రయాణమైనా గమ్యం ఒక్కటే. కలెక్టర్‌గా ఉన్నపుడు సుమారు రూ. 47 కోట్లతో ప్రకాశం జిల్లా రైతాంగానికి నీరందించాం. లోక్‌సత్తా ఉద్యమ సంస్థగా ఉన్నప్పుడే 3 రాజ్యాంగ సవరణలు జరిగాయి.

**కుసుమలత :** జాతిపిత మహాత్మాగాంధీ ఆడవారు అర్ధరాత్రి తిరిగినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టు అన్నారు. కానీ ఉదయం 11 గంటలకే తిరగలేకపోతున్నాం. భద్రత విషయంలో మీరేం చేస్తారు?

**జేపీ :** నేరం చేసిన వ్యక్తికి వేసే శిక్ష ఇతరులకు భయం కలిగించేలా ఉండాలి. అప్పుడే నేరాలు తగ్గుముఖం పడతాయి. లోక్‌సత్తా మహిళల భద్రత విషయంలో ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళ్తుంది.

**రుక్మిణి :** రోడ్లపై చెత్త చెదారంతో దుర్వాసన. ఎక్కడా ఉండలేకపోతున్నాం. క్లీన్‌సిటీ ఎప్పుడవుతుంది?

**జేపీ :** కూకట్‌పల్లిలో పారిశుద్ధ్యం కార్మికుల మధ్య దళారీ వ్యవస్థ ఉండేది. వారిని తొలగించి కార్మికుల చేతికే జీతాలు వెళ్ళేలా చేశాం. అలా అంతా కూడా చేస్తే వారు మంచిగా పని చేస్తారు. అప్పుడే పరిశుభ్రత సాధ్యం.

**కరుణాకర్ :** ఉచిత విద్య అన్నారు. అందరూ ఇంజినీరింగ్ చదివారు. కానీ ఉద్యోగాలు లేవు?

**జేపీ :** చైనాలో కోట్ల ఉద్యోగాలున్నాయి. మనకి లక్షల్లో కూడా లేవు. ఎందుకంటే నాణ్యత లేని విద్య మనది. మేము నాణ్యతగలిగిన విద్య అందిస్తాం.

**సతీష్ :** ఎఫ్‌డీఐ (ఫారన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్) లను మీరు ఎందుకు ఆహ్వానిస్తున్నారు. కొన్ని పార్టీలు వద్దంటున్నాయి కదా?

**జేపీ :** కంప్యూటర్లు వస్తే ఉద్యోగాలు పోతాయన్నారు. ఉద్యోగాలు పెరిగాయే కానీ తరగలేదు. అలాగే ఎఫ్‌డీఐలు వస్తే ఉద్యోగాలు పెరుగుతాయి.

**అభిరాం :** మీరు ఓట్లు చీల్చితే కొందరు అవినీతిపరులు గెలుస్తున్నారు కదా?

**జేపీ :** గెలిచే పార్టీలని అంతా ఓటు వేస్తున్నారు. 293 మంది శాసనసభలో ఏం మాట్లాడుతున్నారు? నేనేం మాట్లాడానో ఐదేళ్లుగా చూశారు కదా? అది బేరీజు వేసుకొని మీరే చెప్పండి ఓటు ఎవరికి వేయాలో అని.

**ఆదిత్య :** మీ పార్టీకి భాజపా, తెలుగదేశంతో పొత్తు ఉంటే బాగుండేది కదా? ఒంటరిగా ఎందుకు బరిలోకి వెళ్తున్నారు?

**జేపీ :** పొత్తులు లేకపోయినా కేంద్రంలో ఎన్డీఏకే మద్దతిస్తున్నాం.

★★★

# అవినీతి రాజకీయం పోవాలి

**"సమర్థ పాలకులకు పట్టం కట్టండి. అవినీతిపరులను పాలరదోలండి" అనే నినాదంతో ఎన్నికలకు వెళ్తున్నామని లోక్‌సత్తా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ కన్వీనర్ డి.వి.వి.యస్. వర్మ పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో పొత్తులు, రాష్ట్ర అభివృద్ధి...తదితర అంశాలపై 'ఈనాడు'తో ముఖాముఖి మాట్లాడారు.....**



**ఎన్నికల్లో లోకసత్తా ఏ నినాదంతో ప్రజల్లోకి వెళుతుంది?**

పాలనా దారిద్ర్యం పోవాలంటే... వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి మానవ అభివృద్ధిని సాధించడం, మౌలిక సదుపాయాల కల్పన కీలకం. అవినీతిపరులకు, అసమర్థులకు అధికారాన్ని అప్పగిస్తే రాష్ట్రానికి భవిష్యత్తు ఉండదు. సమర్థపాలకులకు పట్టం కట్టాలి. అవినీతిపరుల్ని ఓడించాలి. ఈ రెండు నినాదాలతో ప్రజల్లోకి వెళతాం. వైఎస్ హయాంలో 'నీకిది నాకిది' తరహాలో అవినీతి కొత్త రూపంలోకి మారింది. రాజశేఖర్ రెడ్డి హయాంలో జగన్ తన తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని రాష్ట్ర ఖజానాను, పునాదుల్లోంచి పుట్టిన వైకాపాను ఓడించాలి. వనరుల్ని సమర్థంగా వినియోగించేవారికే పట్టం కట్టాలి. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు అవకాశం దక్కేలా వికేంద్రీకరణ జరగాలి.

**ఒంటరిగా పోటీచేస్తామని ప్రకటించిన లోక్‌సత్తా పొత్తులవైపు అడుగులు వేయడానికి కారణాలు ఏమిటి? భాజపా, తెదేపాలతో కలిసి పోటీచేసేందుకు సామీప్యం ఉందా...?**

మన ఎన్నికల వ్యవస్థ విచిత్రమైంది. వచ్చిన ఓట్ల శాతానికి సాధించే సీట్లకు పొంతన ఉండటం లేదు. 2009 ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా మజ్లిస్ కంటే లోక్‌సత్తాకు వచ్చిన ఓట్లే అధికం. కానీ ఆ పార్టీకి ఏడు శాసనసభ స్థానాలు వస్తే, లోక్‌సత్తాకు వచ్చింది ఒకటే. కేంద్రీకృతంగా ఒకచోట ఓట్లుంటేనే భారీగా సీట్లు వస్తున్నాయి. అందుకే పొత్తులకు వెళుతున్నాం. అదే సమయంలో మా అజెండాను విస్మరించడం లేదు. పార్టీల మధ్య సారూప్యత లేనప్పుడు.. సాపేక్షికంగా చూడాలి. రాష్ట్రంలో ఏ పార్టీ కూడా కడిగిన ముత్యం కాదు. అందుకే ఉన్న దాంట్లో భాజపా, తెదేపా మెరుగైనవని భావిస్తున్నాం. కాంగ్రెస్, దేశాన్ని అన్ని రంగాల్లో భ్రష్టుపట్టించింది. గతంలో మతతత్వంతో వ్యవహరించినప్పటికీ భాజపా ప్రస్తుతం ఉపాధి, సుపరిపాలన, మౌలిక సదుపాయాల కల్పనతో ముందుకు వస్తోంది. ఒకవేళ భాజపా మత ప్రాతిపదికన దేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తే ఆ పార్టీకి దూరంగా జరుగుతాం. ఆమ్‌ఆద్మీతో పొత్తుకు ప్రయత్నించినా సాధ్యంకాలేదు. అదో కాగితం పులి.

**లోక్‌సత్తా ఎందుకు ఎదగలేకపోతోంది? స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ తక్కువ స్థానాలకే పరిమితం కావడానికి కారణాలేంటి?**

లోక్‌సత్తా భావజాలానికి నగర, పట్టణ ప్రాంతాల ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. గ్రామాల్లో, కుల, ధన రాజకీయాల ప్రభావం ఉండటంతో అక్కడ విస్తరించలేకపోతున్నాం. భవిష్యత్తులో మార్పు వస్తుందని భావిస్తున్నాం. వరుస ఎన్నికలు రావడం, శాసనసభ ఎన్నికలపైనే పార్టీ ప్రధానంగా దృష్టిపెట్టడంతో స్థానిక ఎన్నికల్లో తక్కువ చోట్ల పోటీ చేస్తున్నాం. ఢిల్లీ విస్తీర్ణంలో చిన్న రాష్ట్రం అక్కడిలాంటి ప్రత్యేక పరిస్థితులు రాష్ట్రంలో లేవు.

**మీ పార్టీ ప్రత్యామ్నాయ రాజకీయాన్ని, గత ఎన్నికల్లో ప్రజలు ఆమోదించలేదు. గత అనుభవం దృష్ట్యా ఈ దఫా లోక్‌సత్తా ఎలాంటి వ్యూహాన్ని అనసరించనుంది. గడిచిన ఐదేళ్లలో చేపట్టిన కార్యక్రమాలేమిటి?**

తొలి ఎన్నికలు కావటంతో విజయాల కంటే విస్తృతప్రచారం కోసం 240 శాసనసభ స్థానాల్లో పోటీ చేశాం. ఈ దఫా గెలుపే లక్ష్యంగా పరిమిత స్థానాల్లో పోటీ చేస్తాం. ప్రత్యామ్నాయ రాజకీయం దేశానికి అవసరం ఉన్నంతకాలం పోరాటం చేస్తూనే ఉంటాం. అవినీతి రాజకీయం పోవాలి. ప్రజలకు మెరుగైన జీవనాన్ని అందించే రాజకీయం రావాలన్నదే మా లక్ష్యం.

గడిచిన ఐదేళ్లలో రాజకీయ వ్యవస్థను ప్రభావితం చేస్తున్న మద్యం విధానాలు, బెల్టుషాపులకు వ్యతిరేకంగా పోరాడాం. రైతులకు గిట్టుబాటు ధరకు బదులు లాభసాటి ధర వచ్చేలా పంటను ఎక్కడైనా అమ్ముకునే హక్కుండాలని ఎలుగెత్తి చాటాం. రుణమాఫీ వల్ల రైతులకు ప్రయోజనం ఉండదు. రుణాల్ని రద్దు చేసినా ఆత్మహత్యలు ఆగలేదన్న విషయాన్ని గుర్తించాలి. పంటలకు మంచి ధర వచ్చేలా ఏ రాష్ట్రంలోనైనా అమ్ముకునే ఏర్పాట్లు చేయడమే పరిష్కారం.

**కొత్త ఓటర్లు భారీగా పెరిగారు. యువతను ఆకట్టుకునేందుకు మీ ప్రణాళిక ఏంటి?**

లోక్‌సత్తా అధినేత జయప్రకాష్ నారాయణ్ ఎక్కడికి వెళ్లినా యువతను కలుస్తూ వారిని చైతన్యపరుస్తున్నారు. సామాజిక మీడియాలో తమ గళం విప్పుతున్నారు. సుపరిపాలనలో, మంచి భవిష్యత్తును ఎవరు అందించగలరన్న విషయంపై యువతలో స్పష్టత రావాల్సిన అవసరం ఉంది. అప్పుడే దేశ రాజకీయం మారుతుంది.

**తెలుగు భాష, తెలుగు అభివృద్ధిపై లోక్‌సత్తా ఏ తీరుగా ముందుకు సాగుతుంది?**

పాఠశాల విద్య నుంచి పరిపాలన వరకు తెలుగుకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రభుత్వ వెబ్‌సైట్లు, మండల స్థాయి పరిపాలన విషయాలు తెలుగులోనే ఉండాలి. మాతృభాష అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఐదో తరగతి వరకు బోధనభాషగా తెలుగు ఉండాలి. ఆంగ్లపదాలకు అచ్చ తెలుగు పదాలను ఎప్పటికప్పుడు అభివృద్ధి చేయాలి. సంస్కృతి సంప్రదాయాలను కొనసాగించడానికి – ప్రత్యేకంగా పాఠ్యపుస్తకాలు, ఇతర రూపాల్లో శ్రద్ధ తీసుకోవాలి.

* * *



**కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న లోక్‌సత్తా మల్కాజ్‌గిరి లోక్‌సభ అభ్యర్థి డాక్టర్ జయప్రకాష్ నారాయణ్**

# అవినీతిని అరికట్టడం సాధ్యం

- డా॥ జయప్రకాష్ నారాయణ్

దాదాపు 16 ఏళ్ల క్రితం, కిందటి శతాబ్దం నాటి మాట. రోజువారీ చిన్నపనికి కూడా లంచాలిస్తూ కూడా అది తమ తలరాత అని కోట్లాదిమంది ప్రజలు నలిగిపోతున్నా కూడా వ్యవస్థను మార్చగల వనరులు, ఆలోచనాసామర్థ్యం ఉన్నవారు, రాజకీయాన్ని నడిపిస్తున్న నేతలు, అవినీతి ఒక పెద్దసమస్య కాదు అని భావిస్తున్న రోజులవి. తొలితరం నేతల స్ఫూర్తిని ఇంకా వీడనివారు, అవినీతి తీవ్రత అర్థమై నలిగిపోతున్న మధ్యతరగతివారు, పాఠశాలల్లో నైతికపాఠాలు బోధిస్తున్నవారిలో, నేర్చుకుంటున్నవారిలో కొందరు మాత్రం అవినీతి అంతానికి ఏదోక గట్టి ప్రయత్నం జరగాలని బలంగా కోరుకునే దశ అది. వారు కూడా ఒక అమూర్తభావనగా అవినీతిపై పోరాటానికి సన్నద్ధంగా వున్నారు తప్ప నిర్దిష్ట పరిష్కారాలేమిటో, వాటి ద్వారా మార్పులు ఏ క్రమంలో సాధించాలో వారికీ అవగాహన లేదు. కేవలం రోడ్లెక్కి నినాదాలు చేస్తే అవినీతికి వ్యతిరేకంగా పోరాటం జరుగుతుందని భావించేవారు.

ఈ దశలో ఆ రెండు అంశాలపై స్పష్టతతో అవినీతిపై లోక్‌సత్తా ఓ సమగ్ర ఉద్యమంగా సమరభేరి మోగించింది. గతంలో చేసిన అవినీతి వ్యతిరేక పోరాటాలను, ప్రక్షాళనకు చేసిన ప్రయత్నాలను పరిగణలోకి తీసుకుంటూనే, అవినీతి నిరోధానికి తగిన బలమైన వ్యవస్థల్ని ఏర్పాటు చేయటానికి మునుపెన్నడూలేని పరిష్కారాలను, అవకాశాలను చూపుతూ అవినీతి అంతాన్ని ఓ బలమైన రాజకీయ ఎజెండాగా లోక్‌సత్తా చేయగలిగింది.

మొదటగా, అవినీతి అనేది భారతదేశం ఎదుర్కొంటున్న ఒక భయంకర జాడ్యమని, దాన్నలాగే వదిలేస్తే పేదలను, నిస్సహాయులను పీల్చిపిప్పిచేస్తుందని, అభివృద్ధిని, సమాజాన్ని క్రమంగా కబళించేస్తుందని, కాబట్టి భారతదేశ నిర్మాణానికి మౌలిక ఎజెండాగా అవినీతి నిర్మూలన పోరాటాన్ని చేపట్టాలని లోక్‌సత్తా నిర్ద్వంద్వంగా పేర్కొంది. అలాగే, ఇదేదో కేవలం గడచిన కొన్ని సంవత్సరాల నుంచి మాత్రమే వచ్చిన సమస్యకాదని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచే ఉన్నసమస్యని, బహుముఖ వ్యవస్థీకృతంగానే ఆ జాడ్యాన్ని అంతం చేయాలని స్పష్టంచేసింది. ఉదాహరణకు, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే 1948లోనే మహాత్మాగాంధీకి వచ్చిన లేఖలలో సైతం అవినీతి ప్రస్తావన ఉంది. అందులో దేశభక్త కొండా వెంకటప్పయ్య వంటి వారు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌లో ఆనాటి లంచగొండితనాన్ని సవివరంగా పేర్కొంటూ ఎంతో ఆవేదనతో గాంధీగారికి లేఖ రాశారు. ఆ లేఖను స్వయంగా తన ప్రార్థనాసమయంలో గాంధీజీ బైటపెట్టారు. అలాగే కేవలం లోక్‌పాల్ వంటి ఒక చట్టంతోనే అవినీతి అంతం సాధ్యంకాదని, అధికార వికేంద్రీకరణతో జనం చేతులలోకి అధికారం తీసుకెళ్లటం సహా వివిధ సమూల సంస్కరణలతో బహుముఖ పోరాటం చేయాలని వివరించింది.

అవినీతిపై పోరాట చైతన్యాన్ని ఇంకా విస్తరించే మంచి ఉద్యమాలు వచ్చినా, ఎజెండా, పంథా లోక్‌సత్తాదే సరైనదని ఇన్నేళ్లకాలంలో నిగ్గుతేలింది. 1997లో లోక్‌సత్తా ఉద్యమాన్ని ప్రారంభించిన సమయంలో 'భవిష్యత్ భారతం' దార్శనిక వ్యాసాల ద్వారా ప్రజలతో నేను పంచుకున్న ఈ మాటలు ఆ వాస్తవాన్నే రుజువుచేస్తున్నాయి...

"అవినీతి నశించాలని నినాదాలు చేస్తే కాదనే వారెవరూ ఉండరు. అవినీతికి పాల్పడేవారు కూడా అందులో చేరి నినదిస్తారు. అవినీతి కొనసాగాలని బహిరంగంగా కోరే మనిషి ఒక్కరూ కనిపించరు. కానీ అంతమాత్రాన అవినీతి తొలగిపోదు. మనిషి ప్రవర్తనని మంది సంక్షేమం కోసం క్రమబద్ధంచేసే రాజ్యవ్యవస్థ లేనినాడు అవినీతి ఖాయంగా వర్ధిల్లుతుంది. మనదేశంలో నేడదే జరుగుతోంది. జనసామాన్యాన్ని ప్రతిరోజూ, ప్రతిచోటా అవినీతి పీడిస్తోంది. సరైన సంస్కరణల్ని సమగ్రంగా చేపట్టనంతవరకూ ఎన్నిసార్లు ఎన్ని ప్రభుత్వాలను ఓడించి కొత్త ప్రభుత్వాలను ఎన్నుకున్నా ప్రజలకు అవినీతి బాధలు తప్పవు. చివరకు ప్రజాస్వామ్యం అంటే ప్రజలకున్న విశ్వాసం సడలిపోతోంది. 'ఏ రాయి

అయితేనేం పళ్ళూడగొట్టుకోవటానికి, ఎవరు గెలిస్తేనేమి, జరిగేది ఒకటేగా!' అనే నిరాశ వ్యాప్తి చెందుతోంది.

అందుకే నినాదాలతో కాలక్షేపం చేయకుండా, అవినీతిని అంతమొందించటానికి అవసరమైన నిర్దిష్ట కార్యక్రమాల్ని, పాలనా సంస్కరణల్ని చేపట్టాలి. వీటి పట్ల అవగాహనతో క్రమపద్ధతిలో పోరాడితే ఖచ్చితంగా విజయం సాధించగలం.

అవినీతి పోవాలంటే మన వ్యవస్థలో ఆటగాళ్లను మారిస్తే చాలదు–ఆట నియమాలనే మార్చి ప్రజలకు జవాబుదారీగా ఉండే దాపరికంలేని పాలనావ్యవస్థను నిర్మించాలి. ప్రజలకు నిజమైన అధికారాన్నిచ్చి ప్రజాస్వామ్యాన్ని సార్థకం చేయాలి. తప్పుచేసిన వాళ్లకి వెంటనే దండన ఉండే విధంగా పాలనని సంస్కరించాలి.

అవినీతికి పాల్పడినవారికి శిక్ష పడుతుందన్న భయాన్ని, నీతిపరులకు గుర్తింపు ఉందన్న విశ్వాసాన్ని కలిగించటం తక్షణావసరం. కౌటిల్యుడి అర్థశాస్త్ర కాలం నుంచి నేటివరకు, అభివృద్ధి చెందిన దేశాల నుంచి భారత్ తదితర అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలవరకు, అన్ని కాలాలలోనూ, అన్ని సమాజాలలోనూ ఇదే సత్యం.

అన్ని స్థాయిలలో బలమైన అవినీతి నిరోధక సంస్థల్ని ఏర్పాటు చేసే చట్టం తెచ్చి, నిర్దిష్ట కాలంలో–ఆరోపణలు వచ్చిన నాటి నుంచి 90రోజులలోగా– విచారణ పూర్తిచేసి నిజనిర్ధారణ చేయాలి. ఒకసారి ఫలానా వ్యక్తి అవినీతికి పాల్పడ్డాడని సంస్థ నిర్ణయం చేస్తే ఆ నిర్ణయం ప్రభుత్వానికి శిరోధార్యం కావాలి. మళ్లీ వేరే ప్రక్రియ లేకుండా తక్షణం కొన్ని శిక్షలు అమలు జరగాలి. అవినీతిపరుడు వెంటనే పదవి కోల్పోవాలి. దాంతోపాటు అతడి ఆస్తిపాస్తుల మొత్తం, అతడి సమీప బంధువులు ఆస్తులు తక్షణం ప్రభుత్వపరం కావాలి. ఆస్తులు జప్తుచేయకపోతే లక్షల రూపాయల లంచం పొందాక, ఆ ఉద్యోగికి జరిగే నష్టం స్వల్పం. కోట్లు తినేసినవాళ్ళకి నెలజీతం ఇచ్చే ఉద్యోగం పోవటం మాత్రమే శిక్ష అయితే, చాలామంది అందుకు సిద్ధపడతారు. నేటి పరిస్థితులలో ఉద్యోగం ఊడటంతోపాటు, ఆ ఉద్యోగికి, అతని కుటుంబానికి చెందిన ఆస్తులు పోతాయన్న భయం ఉంటే, చాలామంది అవినీతికి దూరంగా ఉంటారు. అతణ్ణి వెంటనే న్యాయస్థానంలో విచారించి, కనీసం ఐదుసంవత్సరాలకు తగ్గకుండా కఠిన జైలుశిక్ష విధించే ఏర్పాటు ఉండాలి. అలాంటి కేసులలో ఒక అప్పీలుకి మించి లేకుండా న్యాయవిచారణ, అప్పీలు రెంటికీ ఒక్కొక్కస్థాయిలో 90 రోజుల పరిమితిలో విధిగా న్యాయనిర్ణయం జరిగే విధంగా చట్టం చేయాలి. నిష్పాక్షిక రాజ్యాంగ నియామకం, 90 రోజులలో అవినీతి ఆరోపణలపై తుది నిర్ణయం, విధిగా పదవి నుంచి తొలగింపు, సొంత, ఇతర కుటుంబసభ్యుల ఆస్తి ప్రభుత్వపరం, కనీస జైలుశిక్ష, అప్పీళ్ళకు పరిమితులు– ఇవన్నీ కఠినంగా అనిపించవచ్చు. కానీ దేశవాసుల భవిష్యత్తుని సంరక్షించుకోవాలంటే, ఈపాటి కాఠిన్యం నేటి పరిస్థితులలో అవసరం. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం అంటే విశృంఖలత్వం కాకూడదు. నిర్లజ్జగా అవినీతికి పాల్పడేవాళ్లని శిక్షించకపోవటంతో, అవినీతి స్వేచ్ఛని, జాతి ప్రగతిని తీవ్రంగా దెబ్బతీస్తోంది.

అవినీతిని పూర్తిగా అదుపులోకి తేవాలంటే కేవలం చట్టపరమైన ఏర్పాట్లు చాలవు. బలమైన అవినీతి నిరోధక చట్టంతోపాటు ఇతర పాలన, రాజకీయ సంస్కరణలను చేపట్టాలి. అధికారాన్ని వికేంద్రీకరించి జనం చేతులలోకి తీసుకెళ్ళేందుకు, రాజకీయ, ఎన్నికల వ్యవస్థల్ని సమూలంగా మార్చేందుకు, ఉద్యోగులు, అధికారుల నియామకాలలో మధ్య యుగ సంస్కృతిని అంతమొందించేందుకు, నేరమయ రాజకీయాన్ని అణచివేసేందుకు, న్యాయస్థానాలు సకాలంలో న్యాయాన్నందించేందుకు కావలసిన మౌలిక ప్రజాస్వామ్య సంస్కరణలు చేపట్టాలి. అలాగని ఒక దానికోసం మరొకటి ఆగనక్కర్లేదు. రాజ్యవ్యవస్థని కలుషితం చేస్తున్న అవినీతిని సమర్థవంతంగా ఎదుర్కొనాలంటే వెంటనే అందుకు యుద్ధప్రాతిపదికన చట్టపరమైన చర్యలు చేపట్టాలి."

అవినీతి అంతానికి సింగిల్ ఫార్ములా లేదు కాబట్టి, బహుముఖ పోరాటం చేయాలి కాబట్టి, ఆవేశంతోపాటు అవగాహనతో, ఓర్పుతో పోరాడితేనే ఫలితాలు సాధించగలమని ప్రజలకు వివరిస్తూ, ఆ దిశగానే ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసేందుకు తగిన కార్యాచరణను తీసుకున్నాం. చివరకు అవినీతి అంతానికి, లోక్‌సత్తా పర్యాయపదంగా మారింది. అవినీతి అంతం... లోక్‌సత్తా పంతం నినాదం ప్రజలలో విశేష ప్రాచుర్యం పొందింది.

లోక్‌సత్తా కృషి వల్ల అవినీతి జాడ్యంపై, అవినీతి నిర్మూలనకు చేపట్టాల్సిన చర్యలపై కార్యాచరణ దిశగా ప్రజలలో కొంత చైతన్యం వ్యాపించింది. ఆంధ్రప్రదేశ్‌తో మొదలుపెట్టి దేశవ్యాప్తంగా రాజకీయనేతలు, పార్టీలు అవినీతి గురించి

మొక్కుబడిగానైనా మాట్లాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు తప్పనిసరిగా తమ ఆస్తుల వివరాలను, నేరచరిత్రను వివరించాల్సిన చట్టాన్ని, పార్టీలకు ఇచ్చే విరాళాలలో నల్లధనాన్ని అదుపుచేయటానికి ఆ చందాలకు ఆదాయపు పన్ను రాయితీని కల్పించే పార్టీ ఫండింగ్ చట్టాన్ని లోక్‌సత్తాయే సాధించింది. అవినీతి నిరోధకంలో ఇవి కీలకపరిణామాలే అయినా, దేశనిర్మాణానికి అవసరమైన ఎజెండాపై రాజకీయాలకతీతంగా అన్ని పార్టీలనూ ఏకం చేసేందుకు లోక్‌సత్తా ప్రయత్నిస్తున్నా అవినీతిరహిత పార్టీని, అభ్యర్థులను ఎన్నుకునే అవకాశం ప్రజలకు లేకపోవటం, పార్టీలు కూడా ప్రజలకు తాము తప్ప గత్యంతరం లేదనే పెత్తందారీ ధోరణితో అవినీతిపై దాటవేత ధోరణితో వ్యవహరిస్తుండటం వల్ల లోక్‌సత్తా 2006లో రాజకీయ పార్టీగా వచ్చి అవినీతి నిర్మూలన కోరుకునే వారికి ఒక వేదికను అందించింది. వివిధ దేశాలలో అవినీతి నిర్మూలనకు జరిగిన ప్రామాణిక ప్రయత్నాలన్నిటినీ అధ్యయనం చేసి భారతీయ పరిస్థితులకు అన్వయించి బలమైన లోక్‌పాల్ కోసం రెండో పరిపాలనాసంస్కరణల సంఘం (ఏఆర్‌సీ)లో సభ్యునిగా నేను రాసిన అంశాలను క్రోడీకరించి కేంద్రంలో బలమైన లోక్‌పాల్, రాష్ట్రాలలో బలమైన లోకాయుక్త, జిల్లాలలో అంబుడ్స్‌మన్‌ని ఏర్పాటు చేయాలని ప్రయత్నం ప్రారంభించాం. (రెండో ఏఆర్‌సీలోని అంశాలను పరిగణలోకి తీసుకునే బ్రిటన్ వంటి దేశాలు తమ అవినీతి నిరోధక వ్యవస్థను పటిష్ఠం చేసుకునేలా కొత్తచట్టాలు చేసుకున్నాయి). ఆంధ్రప్రదేశ్‌లో అప్పటికే రాజకీయ నేతలు, ఉన్నతాధికారుల అవినీతి మేటలు వేసింది. దేశంలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ అవినీతి సొమ్ముతో అధికారంలోకి రావటం, తరతరాలకూ సరిపడా వేలకోట్ల సొమ్ముల్ని దోచేయటం జరిగిందని, ఇందులో కొందరు ఐఏఎస్, ఇతర ఉన్నతాధికారులు కూడా వాటాలు పొంది వందలకోట్లు పోగేసుకున్నారని స్పష్టమైన ఆరోపణలు వచ్చాయి. డబ్బు, మద్యం పంచకుండా కేవలం రూ.4,92,326 వ్యయంతో 2009 ఎన్నికలలో కూకట్‌పల్లి శాసనసభాస్థానం నుంచి ఎన్నికైన నేను, అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేసిన జూన్ నెలలోనే రాష్ట్రంలో బలమైన లోకాయుక్తని తెచ్చి అవినీతిపరుల ఆటకట్టించటానికి అవినీతి నిరోధక చట్టసవరణ బిల్లు-2009ని అధికార, ప్రతిపక్ష పార్టీలతోపాటు శాసనసభలోని అన్ని విపక్షపార్టీలకూ అందచేశాను (జూన్ 10, 2009న). ఆ చట్టాన్ని ఆమోదించి అవినీతి నిర్మూలనకు చిత్తశుద్ధిని, రాజకీయ సంకల్పాన్నీ చాటాలని కోరాను. ఆ బిల్లు స్ఫూర్తితోనే తెలుగులో 'లీడర్' అనే సినిమా కూడా వచ్చింది.

ఆ బిల్లుకు అన్ని పార్టీల మద్దతును కోరటంతోపాటు ప్రజల్ని చైతన్యపరిచేందుకు అమెరికాలోని పీపుల్ ఫర్ లోక్‌సత్తా అనే స్వచ్ఛంద రాజకీయ సంస్థ 1930లలో గాంధీ స్వాతంత్ర్యోద్యమంలో భాగంగా దండియాత్ర తరహాలో యాత్ర నిర్వహించింది. 2011 మార్చిలో వారు దండియాత్ర-2 పేరుతో అమెరికాలోని శాన్‌డిగో నుంచి శాన్‌ఫ్రాన్సిస్కో వరకూ 35 నగరాలలో గాంధీ ఆనాడు నడిచినంత దూరం (240 మైళ్లు) అవినీతికి వ్యతిరేకంగా పాదయాత్ర చేశారు.

ఆ స్ఫూర్తితోనే అన్నా హజారే బృందం 2011లో లోక్‌పాల్‌పై ఢిల్లీ, ముంబయి కేంద్రంగా ఐఏసీ (ఇండియా ఎగనెస్ట్ కరప్షన్) పేరుతో ఉద్యమం చేపట్టింది. 2జీ స్పెక్ట్రం, కామన్వెల్త్, ఆదర్శ్ వంటి అతి భారీ కుంభకోణాలు వరసగా వెలుగులోకి రావటం, మునెన్నడూ లేని రీతిలో మీడియా కూడా అవినీతి వ్యతిరేక ఉద్యమానికి తనవంతు సహకారం అందించటంతో అన్నా ఉద్యమం జాతి మొత్తాన్నీ కదిలించింది. అవినీతికి వ్యతిరేకంగా ప్రజలలో ఆలోచనాపరులు మూకుమ్మడిగా పెద్దఎత్తున కదిలారు. అన్నా పోరాటపంథాను వ్యతిరేకించినా, ఆయన బృందం అవినీతి వ్యతిరేక పోరాటాన్ని లోక్‌సత్తా మనస్ఫూర్తిగా సమర్థించింది. యూపీయే ప్రభుత్వ నియంతృత్వ, అనుచిత దాడుల నుంచి ఆయనకు అండగా నిలబడింది. రాజకీయ, పాలనావ్యవస్థలలోని అవినీతిని కట్టడిచేసేలా బలమైన అవినీతి నిరోధక వ్యవస్థల్ని వేగంగా నిర్మించేందుకు అదో మంచి అవకాశంగా వినియోగించాలని లోక్‌సత్తా భావించింది. నేను దేశవ్యాప్తంగా వివిధ నగరాలలో పలు కార్యక్రమాలలో పాల్గనటంతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేకంగా లోక్‌పాల్ రథయాత్ర పేరుతో విస్తృతంగా పర్యటించి ఆయా వ్యవస్థల ఏర్పాటుపై పైపైన కాకుండా లోతైన అవగాహనను ప్రజలలో, ముఖ్యంగా యువత, విద్యార్థులలో పెంచేందుకు గట్టి ప్రయత్నం చేశాను. కరపత్రాలు, చిన్నపుస్తకాలను విరివిగా వారికి అందించాం. లోక్‌సత్తా ప్రధాన కృషితో 2005లో వచ్చిన పాలనా సమాచారహక్కు చట్టంతో రూపుదిద్దుకున్న పౌరయోధులు, లోక్‌సత్తా కార్యకర్తలు ఐఏసీ ఉద్యమంలో పెద్దఎత్తున పాల్గన్నారు.

లోక్‌పాల్ ఉద్యమ సమయంలో చాలా బాధ్యతాయుతంగా, వాస్తవిక దృక్పథంతో స్పందించిన లోక్‌సత్తా,

తన వంతు బాధ్యతగా లోక్‌పాల్ ముసాయిదా బిల్లును తయారుచేసి కేంద్రప్రభుత్వానికి, పార్లమెంటులోని అన్నిపార్టీల సభ్యులకు, పార్లమెంటు స్థాయీ సంఘానికి అందచేసింది. లోక్‌సత్తా డ్రాఫ్ట్ బిల్లులోని అంశాలను తీసుకుని జన్ లోక్‌పాల్‌లో పలుమార్లు మార్పులుచేర్పులు చేసుకున్నారు కూడా. విభేదాలపేరుతో ఉద్యమం నీరుగారిపోకుండా లోక్‌పాల్‌పై ఏకాభిప్రాయాన్ని సాధించేందుకు ఢిల్లీ, హైదరాబాద్‌లో వివిధ అవినీతి నిరోధక వ్యవస్థలలో పనిచేసిన నిజాయతీపరులైన ఉన్నతాధికారులతో, మీడియా, న్యాయ వ్యవస్థల ప్రముఖులతో, అరవింద్ కేజ్రీవాల్, కిరణ్‌బేడీ తదితర సామాజిక ఉద్యమకారులుసహా జాతీయస్థాయి పౌరప్రముఖులతో రౌండ్‌టేబుల్ సమావేశాలను నిర్వహించాం. ఇందులో ఏకాభిప్రాయంతో కొన్ని అంశాలను ఆమోదించి పార్లమెంటరీ స్థాయీసంఘం ముందు వాదనల్ని వినిపించాం. ముఖ్యంగా జాతీయస్థాయిలో లోక్‌పాల్‌లాగే, రాష్ట్రాలలో బలమైన లోకాయుక్త ఒకేసారి వచ్చేలా పార్లమెంటులో లోక్‌పాల్ చట్టాన్ని తేవాలని, ఐక్యరాజ్యసమితి అవినీతి నిరోధక తీర్మానాన్ని భారతప్రభుత్వం ధృవీకరించినందున ఇలా జాతీయస్థాయి చట్టం చేసే అధికారం పార్లమెంటుకు ఉందని లోక్‌సత్తా వాదించింది. అయితే రాష్ట్రాలకు అధికారం పేరుతో సాంప్రదాయ రాజకీయ పార్టీలు ఆ వాదనను వీగిపోయేలా చేశాయి. దాదాపు 80శాతం బలమైన లోక్‌పాల్ 2011లోనే వచ్చే అవకాశాన్ని పంతాలు, పట్టింపులు, పక్షపాత రాజకీయాల వల్ల భారతదేశం కోల్పోయినా లోక్‌సత్తా నిరుత్సాహపడ లేదు. జాతిహితం కోసం అందరినీ ఏకం చేసి బలమైన చట్టాన్ని తెచ్చేందుకు తన పోరాటాన్ని ఇంకా కొనసాగిస్తూనే ఉంది. లోక్‌పాల్, లోకాయుక్తలతోపాటు, పౌరులకు ప్రభుత్వ సేవల్ని, అంటే ధ్రువపత్రాలు, పాసుపుస్తకాలు వంటి సేవల్ని ఒక హక్కుగా నిర్ణీత కాలవ్యవధిలో అందించటం, అందించలేకపోతే రోజుకు కనీసం రూ.100 చొప్పున జరిమానా చెల్లించేలా సిటిజన్స్ ఛార్టర్ చట్టం, రాజ్యాంగపరిరక్షణకు కీలకమైన న్యాయవ్యవస్థలో అవినీతి నిరోధానికి జాతీయ జ్యుడీషియల్ ఏర్పాటు కోసం లోక్‌సత్తా కృషి చేస్తోంది. వీటన్నిటినీ త్వరలో సాకారం చేయగలమన్న విశ్వాసం ఉంది.

**లోక్‌పాల్, లోకాయుక్త, సిటిజన్స్ ఛార్టర్లు, జాతీయ జ్యుడీషియల్ కమిషన్‌లపై లోక్‌సత్తా ప్రతిపాదనలు స్థూలంగా...**

**లోక్‌పాల్‌పై...**

(ప్రభుత్వ లోక్‌పాల్ బిల్లుతోపాటు పౌరసమాజ కార్యకర్తల నుంచి, డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ నుంచి వచ్చిన అన్ని సూచనల్ని కూడా పార్లమెంటు స్థాయీ సంఘం పరిగణలోకి తీసుకుంటుందని ప్రధానమంత్రి డా॥ మన్మోహన్ సింగ్ ఆగస్టు 25, 2011న లోక్‌సభకు చెప్పారు) భారత ప్రభుత్వ లోక్‌పాల్, లోకాయుక్త బిల్లు, 2011కు సవరణలు సూచిస్తూ ఆగస్టు 26, 2011న, సెప్టెంబర్ 07,2012న పార్లమెంటరీ స్థాయీ సంఘం ముందు నిర్మాణాత్మకంగా, సృజనాత్మకంగా లోక్‌సత్తా వినిపించిన ప్రధాన వాదనలివి...

- లోక్‌పాల్ బిల్లులో భాగంగానే రాష్ట్రాల్లో బలమైన లోకాయుక్తల్ని ఏర్పాటు చేయాలి. పార్లమెంటు 'లోక్‌పాల్ మరియు లోకాయుక్తల చట్టం'ను తీసుకురావాలి. క్రిమినల్ చట్ట నిబంధనలు, నేర పరిశోధన కేంద్రం రాష్ట్రాల ఉమ్మడి జాబితాలోకి వస్తాయి కాబట్టి లోకాయుక్తపై చట్టం చేసే అధికారం పార్లమెంటుకు ఉంది. దాంతోపాటు, ఐక్యరాజ్యసమితి అవినీతి వ్యతిరేక ఒప్పందాన్ని భారతదేశం ధృవీకరించినందున రాజ్యాంగంలోని ఆర్టికల్ 253కింద కూడా అవినీతిపై దేశవ్యాప్తంగా వర్తించే చట్టాన్ని చేసే అధికారం పార్లమెంటుకు ఉంది. అంతర్జాతీయ ఒప్పందాలకనుగుణంగానే గతంలో భారత ప్రభుత్వం మానవ హక్కులకు సంబంధించి, మనీ లాండరింగ్‌కు సంబంధించి చట్టాల్ని చేసిందని మేం కమిటీ దృష్టికి తీసుకొచ్చింది. అయితే రాష్ట్రాల అధికారాలను హరిస్తున్నారంటూ అసలు లోక్‌పాల్ బిల్లుకే ఎసరు పెట్టేలా సాంప్రదాయపార్టీలు, ముఖ్యంగా ప్రాంతీయ పార్టీలు వ్యవహరిస్తున్నందున, వివాదాన్ని అధిగమించేందుకు లోకాయుక్తపై తుదినిర్ణయాన్ని రాష్ట్రాలకే వదిలివేయాలి.
- అవినీతికి నిర్వచనాన్ని మార్చి పరిధిని విస్తరించాలి. లాలూచీ పడి ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించిన కేసుల్లో శిక్షల స్థాయిని పెంచటానికి, అవినీతిపరులైన ప్రజాప్రతినిధులు, ఇతర ప్రజాసేవకుల ఆస్తుల్ని జప్తు చేయటానికి, సి.వి.సి, లోకాయుక్తలకు ప్రాసిక్యూషన్ అధికారాలు ఇవ్వటానికి అవినీతి నిరోధక చట్టం, ఇతర చట్టాలను సవరించాలి. 1988లో ఓ విచారణ సందర్భంగా స్మగ్లర్లు, విదేశీమారకద్రవ్యం ఎగవేతదారుల చట్టం, 1976ను పూర్తిగా సమర్థిస్తూ, అవినీతి కేసులలో కూడా అలా ఆస్తులు జప్తుచేసే చట్టపరమైన నిబంధనలు ఉండాలని సుప్రీంకోర్టు పేర్కొంది. (అక్రమార్జన చేసినందుకు ఇటీవల అమెరికాలో

ఇల్లినాయిస్ గవర్నర్, ఒక ఎన్నారై వైద్యుల జంట తమ ఆస్తులు మొత్తం కోల్పోయిన వైనాన్ని ఇక్కడ కమిటీ సభ్యులకు ఉదాహరణగా వివరించాం).

● లోక్‌పాల్, లోకాయుక్తలు అవి విచారణ జరుపుతున్న కేసుల విషయంలోనే కాకుండా, అవినీతి నిరోధానికి సంబంధించిన అన్ని కేసులకూ సంబంధించిన విషయాలలో మొత్తం ప్రాసిక్యూటర్లను నియమించి, వారిని పర్యవేక్షించే అధికారం ఉండాలి.

● కొన్ని మినహాయింపులు, ముందు జాగ్రత్తలతో ప్రధానమంత్రిని కూడా లోక్‌పాల్ పరిధిలోకి తీసుకురావచ్చు. పదవిలో ఉన్న ప్రధానమంత్రిపై లోక్‌పాల్ విచారణ జరపాలంటే... లోక్‌పాల్‌లోని మూడింట రెండు వంతుల మంది సభ్యులు తమ ముందున్న సాక్ష్యాధారాలను పరిగణలోకి తీసుకుని, పార్లమెంటరీ కమిటీకి అందచేసి, ఆ కమిటీ అనుమతిస్తే ప్రధానమంత్రి ప్రవర్తనపై విచారణ చేపట్టవచ్చు. పార్లమెంటరీ కమిటీలో ఉప రాష్ట్రపతి, స్పీకర్, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు/ నాయకురాలు ఉంటారు. అదే సందర్భంలో, భారతదేశ సార్వభౌమాధికారం, సమగ్రత, దేశ రక్షణ, ఇతర దేశాలతో స్నేహసంబంధాలు, శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలపై వచ్చే ఎటువంటి ఆరోపణలపై విచారణను లోక్‌పాల్ లేదా పార్లమెంటరీ కమిటీ అనుమతించకుండా ప్రధాని పదవికి రెండవ రక్షణ కవచాన్ని ఏర్పాటు చేయాలి.

● మంత్రులు, ఎంపీలు, ఒక హోదా దాటిన అధికారులందరూ, గ్రూప్ 'ఏ' అధికారులందరూ, రాష్ట్రాల ముఖ్యమంత్రులందరూ, ఒక పరిధి దాటిన స్వచ్ఛంద సంస్థలు లోక్‌పాల్ పరిధిలోకి వస్తారు. ముఖ్యమంత్రులందరూ లోక్‌పాల్ పరిధిలోకి రావాలి. (ఒకవేళ లోక్‌పాల్ పరిధిలోకి చట్టం ముఖ్యమంత్రులను చేర్చకపోతే, వాళ్లు లోకాయుక్త పరిధిలోకి రావాలి)

● దిగువస్థాయి అధికారులు సి.వి.సి (కేంద్ర విజిలెన్స్ కమిషన్) పరిధిలోకి వస్తారని, ఎక్స్-అఫీషియో సభ్యులుగా సి.వి.సి లోక్‌పాల్ పరిధిలో ఉంటూ అయితే సి.వి.సి చట్టం కిందే ప్రత్యేక ప్రతిపత్తితో పనిచేస్తుంది.

● ఉన్నతస్థాయి జ్యుడీషియరీకి చెందిన న్యాయమూర్తులు లోక్‌పాల్ పరిధిలోకి రాకూడదని సవరణ పేర్కొంది. న్యాయమూర్తుల నియామకాలకు, తొలగింపునకు ఉప రాష్ట్రపతి నేతృత్వంలో ప్రధానమంత్రి, స్పీకర్, న్యాయశాఖామంత్రి, పార్లమెంటు ఉభయసభల ప్రతిపక్ష నాయకులు, ప్రధాన న్యాయమూర్తి (ముఖ్యమంత్రి, హైకోర్టు న్యాయమూర్తుల విషయంలో సంబంధిత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి)లతో ఒక జాతీయ జ్యుడీషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలి. జ్యుడీషియల్ స్టాండర్స్ మరియు అకౌంటబిలిటీ బిల్లును చట్టంగా చేయాలి. ఈ రెండూ ఉన్నతస్థాయి న్యాయవ్యవస్థకు సంబంధించిన అంశాలను పరిష్కరించగలుగుతాయి. హైకోర్టు నియంత్రణలో ఉన్న దిగువస్థాయి న్యాయవ్యవస్థ అలాగే కొనసాగుతుంది.

● బిల్లులో ప్రతిపాదించిన 9మంది లోక్‌పాల్ ఎంపిక కమిటీ ఒక చిన్న సవరణతో సహేతుకంగానే ఉంది: న్యాయ కోవిదుని మరియు విశిష్ట పౌరుని కేంద్రప్రభుత్వం కాకుండా మిగిలిన ఏడుగురు సభ్యులూ నామినేట్ చేయాలి.

● సి.వి.సి (ఛైర్మన్ + 2 సభ్యులు) లోక్‌పాల్ ఎక్స్-అఫీషియో సభ్యులుగా ఉండాలి. లోక్‌పాల్ తరహాలోనే వారి నియామకాలు జరగాలి. గ్రూప్ 'ఏ', ఉన్నత స్థాయి అధికారులపై వచ్చిన ఆరోపణలను లోక్‌పాల్‌కు బదిలీ చేయటం మినహా చట్టంలోని అన్ని బాధ్యతల్నీ సి.వి.సి నిర్వర్తిస్తుంది.

● ఒక్కసారి సి.వి.సిని లోక్‌పాల్‌తో సంధానం చేసి లోక్‌పాల్ చట్టం, సి.వి.సి చట్టం కిందే ఆ వ్యవస్థ పనిచేస్తుంటే, సి.బి.ఐపై పర్యవేక్షణతోపాటు మార్గదర్శకత్వాన్ని కూడా ఆ వ్యవస్థ అందించగలుగుతుంది. సి.బి.ఐని రెండు విభాగాలుగా చేయాలి. సాధారణ నేరపరిశోధనా విభాగం, రెండోది అవినీతి నిరోధక విభాగం. అవినీతి నిరోధక సి.బి.ఐ కేవలం సి.వి.సికి జవాబుదారీగా ఉంటుంది తప్ప ప్రభుత్వానికి కాదు.

● రాష్ట్రాల ఏసీబీలను (అవినీతి నిరోధక సంస్థలను) లోకాయుక్తల పర్యవేక్షణ, మార్గదర్శకత్వంలోకి తేవాలి. రాష్ట్రాల్లో విజిలెన్స్ యంత్రాంగాన్ని లోకాయుక్త పర్యవేక్షిస్తుంది.

● రెండవ పరిపాలనా సంస్కరణల సంఘం సిఫార్సు చేసినట్టుగా... ఫిర్యాదుల పరిష్కార అథారిటీని (గ్రీవెన్స్ రిడ్రెసల్ అథారిటీ)ని జాతీయస్థాయిలో, ప్రతి రాష్ట్రంలో కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలి.

● లోక్‌పాల్/ లోకాయుక్త విచారణ ఆధారంగా అధికారులను పదవి నుంచి వైదొలగమనే, తొలగించే, హోదాను తగ్గించే ఏర్పాటు లోక్‌పాల్ బిల్లులో ఉండాలి. ఒక ప్రజాసేవకుని ప్రవర్తన తీవ్ర శిక్షార్హమైనదని ఒక్కసారి లోక్‌పాల్/ లోకాయుక్త

నిర్ణయించాక అనంతర విచారణను తప్పనిసరి చేయకూడదు.

● లోక్‌పాల్, లోకాయుక్త బిల్లులోని కొన్ని లొసుగుల్ని, అసంబద్ధ జోడింపుల్ని కూడా స్పష్టంగా కమిటీ దృష్టికి తెచ్చాం. ఉదాహరణకు, ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యాలలోని ప్రజావనరుల కేటాయింపు, గుత్తాధిపత్యం అంశాలను లోక్‌పాల్ పరిధిలోకి తేవటంలో విఫలమయ్యారని వివరించాం. అలాగే కాలనీ సంక్షేమ సంఘాల నుంచి మీడియా సంస్థలు, రాజకీయ పార్టీల వరకూ లక్షలాదిసంస్థలను ఈ బిల్లు లోక్‌పాల్ పరిధిలోకి తీసుకొస్తుందని, ఈ నిబంధన వల్ల లోక్‌పాల్ బాధ్యతల నిర్వహణ ఆచరణలో అసాధ్యంగా మారుతుందని, అసంబద్ధమైన విషయాలలో జోక్యం చేసుకుని పౌరుల స్వేచ్ఛకు భంగం కలిగించటం రాజ్యాంగ విరుద్ధం కూడా అని తెలిపింది. ఇలాంటి లొసుగుల్ని, ఆచరణసాధ్యంకాని జోడింపుల్ని సెలెక్ట్ కమిటీ సరిదిద్దాలని కోరాం.

**సిటిజన్స్ ఛార్టర్ల ఏర్పాటుపైనా లోక్‌సత్తా కృషికి గుర్తింపు, కమిటీ ముందు ప్రతిపాదనలు...**

లోక్‌పాల్‌పై లోక్‌సత్తా ఇచ్చిన పలు సమగ్ర సూచనల్ని పరిగణలోకి తీసుకున్న పార్లమెంటరీ కమిటీ, ఆ నేపథ్యంలోనే సిటిజన్స్ ఛార్టర్ల చట్టానికి సంబంధించి కూడా సూచనల్ని కోరుతూ లోక్‌సత్తాను ఆహ్వానించింది. 2000 సంవత్సరంలోనే లోక్‌సత్తా సిటిజన్స్ ఛార్టర్లను రూపొందించి వాటి అమలు కోసం ఉద్యమించింది. 2001 నుంచి తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లోని మునిసిపాలిటీలలో సిటిజన్స్ ఛార్టర్లు అమలులోకి వచ్చేలా చేసిన విషయం తెలిసిందే.

నిర్ణీత కాలవ్యవధిలో పౌరులకు వస్తు,సేవల్ని ఒక హక్కుగా అందించటం, పౌరుల ఫిర్యాదుల్ని పరిష్కరించటం కోసం ఉద్దేశించిన సిటిజన్స్ ఛార్టర్ల బిల్లు, 2011పై 2012, ఫిబ్రవరి 8న న్యూఢిల్లీలో కేంద్ర న్యాయ, ప్రజాఫిర్యాదుల విభాగ పార్లమెంటరీ సంఘం ముందు హాజరై లోక్‌సత్తా వాదనల్ని వినిపించాం.

**2 జీ లైసెన్సుల రద్దుకు సుప్రీంకోర్టులో పోరాటం, కార్పొరేట్ చట్టాలలో మార్పు కోసం కృషి...**

దేశాన్ని కుదిపేసిన 2జీ స్పెక్ట్రంలో లైసెన్సుల అతిభారీ కుంభకోణంపై లోక్‌సత్తా పదులవేల పోస్టుకార్డులతో, ప్రధానికి రూ.1 మనియార్డర్లతో ప్రచారయుద్ధం చేశాక డిసెంబర్, 2010లో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. జె.ఎం లింగ్డో, ఎన్.గోపాలస్వామి, టి.ఎస్ కృష్ణమూర్తి, పి.శంకర్, జూలియో రెబీరో, అడ్మిరల్ తహిల్యాని తదితర సుప్రసిద్ధ భారతీయులు కూడా పిటిషన్‌లో భాగస్వాములుగా ఉన్నారు. 2జీ అక్రమాల వల్ల ఖజానాకు నష్టం ఎన్ని వేలకోట్లు అనే అంశాన్ని పక్కనపెడితే, ఆ కేటాయింపులో అక్రమాలు జరిగాయనటంలో సందేహం లేదని లోక్‌సత్తా తిరుగులేని సాక్ష్యాలను చూపింది. లాలూచీపడి ప్రకృతి వనరుల్ని కేటాయింపు చేసిన ఈ అవినీతిపై లోక్‌సత్తా వాదనల్ని అంగీకరించిన సుప్రీంకోర్టు 122 లైసెసుల్ని రద్దుచేసింది. (2జీ కుంభకోణం జరగటానికి ముందు, అంతర్జాతీయ పోటీ వేలం ద్వారా కేటాయింపుల్ని చేసి వుంటే ఖచ్చితంగా పదుల వేలకోట్లు ఖజానాకు లభించేవని 3జీ వేలం, ఇతర ప్రామాణిక గణాంకాలను పరిగణలోకి తీసుకుంటే అర్థమవుతుంది).

ఈ సందర్భంగా కార్పొరేట్ అవినీతి కట్టడికి లోక్‌సత్తా కొన్ని నిర్దిష్టమైన ప్రతిపాదనల్ని దేశప్రజల ముందుకు, రాజకీయ పక్షాల ముందుకు, చట్టసభల సభ్యుల ముందుకు తెచ్చింది. అవి...

● భవిష్యత్తులో 2జీ వంటి స్కాంలు, బొగ్గు తదితర కేటాయింపులలో అక్రమాలు పునరావృతం కాకుండా, అవినీతి/అక్రమం/లాలూచీ/ప్రభుత్వానికి నష్టం జరిగినట్టు సాక్ష్యం ఉన్నపుడు ప్రకృతి వనరుల కేటాయింపులో కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వం ఇచ్చే లైసెన్సు లేదా లీజు రద్దయ్యేట్టు ప్రభుత్వం చట్టం చేయాలి. అవినీతి సొమ్ముతో సంపాదించిన లైసెన్సులు/లీజులు రద్దవుతాయనే భయం ఉంటే కార్పొరేట్లు అవినీతికి పాల్పడటం బాగా తగ్గుతుంది.

● విలువైన, పరిమితమైన ప్రకృతి వనరులను అంతర్జాతీయ పోటీ వేలం ద్వారానే ప్రభుత్వం కేటాయించాలి. ఆ వనరుల నుంచి కార్పొరేట్లు గుత్తాధిపత్యం ద్వారా లేక ప్రపంచ ఆర్థిక వాతావరణం వల్ల అనూహ్య లాభాలను (విండ్‌ఫాల్ ప్రాఫిట్స్) ఆర్జించినపుడు ఆ అనూహ్య లాభాలపై కఠిన పన్ను విధించేలా రెండో చట్టాన్ని తేవాలి. కొన్ని బ్రిటీష కంపెనీలు ఉత్తర సముద్రంలో చమురును కనుగొని, చమురు ధరలు ఆకాశాన్నంటినప్పుడు బ్రిటీష ప్రభుత్వం 1977లో అటువంటి చట్టాన్ని అమలు చేసింది. 2-జీ స్పెక్ట్రం లైసెన్సుల్ని అడ్డదారుల్లో తెచ్చుకుని, వాటిని కొన్ని వారాల్లోనే వేలకోట్ల అదనపు ధరకు అమ్ముకున్న కంపెనీలన్నీ విండ్‌ఫాల్ ప్రాఫిట్స్ పన్ను పరిధిలోకి వస్తాయి.

● అదేసమయంలో, అమెరికాలోని తప్పుడు క్లెయిమ్‌ల

చట్టం తరహాలో మరో చట్టాన్ని కూడా మనదేశంలో తేవాల్సిన సమయం ఆసన్నమైంది. స్వతంత్ర ప్రతిపత్తి, స్థామర్థ్యంగల అథారిటీ నిర్ణయించిన విధానంలో అక్రమాలు/వక్రీకరణ/ఉల్లంఘన చేయటం వల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లితే, నష్టానికి మూడు నుంచి ఐదురెట్లు సమానంగా సివిల్ పెనాల్టీని దోషి చెల్లించాల్సుంటుందన్నారు. అమెరికా ప్రభుత్వం ఆ చట్టం ద్వారా 10బిలియన్ డాలర్లను వసూలు చేసింది.

చట్టాలలో ఈ మార్పులతోపాటు అవినీతికి మూలమైన రాజకీయ, ఎన్నికల వ్యవస్థల ప్రక్షాళన కూడా ఎంతో అవసరం. 2009 ఎన్నికలలో మన రాష్ట్రంలో ఒక్కో ప్రధాన సాంప్రదాయ పార్టీ చాలా అసెంబ్లీ స్థానాలలో రూ.5కోట్లు, పార్లమెంటు స్థానాలలో రూ.20కోట్లు ఖర్చు చేసినట్టు స్వయంగా అభ్యర్థులే ఒప్పుకుంటున్నారు. అంతకుఅంత అవినీతి ద్వారా దండుకునేందుకే వారు అలా ఖర్చుచేస్తున్నారు. ఇంత భారీ వ్యయం వల్ల నిజాయతీపరులు, సమర్థులు రాజకీయాలలోకి రాలేకపోతున్నారు. ఫలితంగా అవినీతి నిరాఘాటంగా కొనసాగుతోంది. ఈ పరిస్థితిని మార్చాలంటే ఒక్క ఓటుతో నెగ్గినా నెగ్గినట్టే అనే ప్రస్తుత ఎన్నికల వ్యవస్థలో గెలుపును శాసించే కాసిని ఓట్ల కోసమే విచ్చలవిడిగా డబ్బు వెదజల్లుతారు. ఎన్నికలలో ధనప్రవాహాన్ని కట్టడిచేయాలంటే ప్రస్తుత ఎన్నికల వ్యవస్థను మార్చాలి. నిజాయతీ, సేవాసామర్థ్యం గలవారు రాజకీయాలలోకి వచ్చేలా పార్టీలను ప్రజాస్వామీకరించి ప్రజల ఆస్తిగా మార్చాలి, పార్టీల విరాళాల సేకరణలో నల్లధనం లేకుండా పారదర్శకంగా, జవాబుదారీతనంతో జరిగేలా చేయాలి, ఎన్నికల వ్యవస్థను మార్చాలి. ఆ లక్ష్యాల కోసం కూడా లోక్‌సత్తా కృషి చేస్తోంది. అలాగే స్థానికంగా అవినీతిని ఎదుర్కోగలిగే అవకాశం ఉంటేనే, పర్యవేక్షించే అవకాశం ఉంటేనే ప్రజలు అవినీతిని కట్టడి చేయగలుగుతారు. ప్రజాస్వామ్యం విస్తరించినకొద్దీ అవినీతి తగ్గుతుంది. అందుకే అవినీతిపరులైన నేతలు, అధికారులు ప్రజాస్వామ్య వికాసాన్ని అడ్డుకుంటుంటారు. నియంతృత్వం సైనికపాలన రూపంలో వున్నా, కమ్యూనిజం రూపంలో వున్నా అక్కడ అవినీతి విశృంఖలమవుతూ మేటలు వేస్తుందని పొరుగున ఉన్న చైనా తదితర దేశాల అనుభవాలు మనకు తాజా ఉదాహరణలు. ఈ నేపథ్యంలోనే, అవినీతిపై పోరులో కీలకాంశంగా అధికార వికేంద్రీకరణ కోసం రాజీలేకుండా పోరాడుతున్నాం.

లోక్‌సత్తా సుదీర్ఘ బహుముఖ కృషి, అన్నా బృందం చేసిన మేలుకొలుపు వల్ల ప్రజలలో అవినీతిపై చైతన్యం మరింత పెరిగిందిగానీ, ఇంకా ప్రజలలో గందరగోళం, నిరాశ తొలగిపోలేదు. ఎన్నికలలో తమ ఓటు ద్వారా, తమ భావప్రకటనా స్వేచ్ఛ ద్వారా అవినీతిపరుల్ని ఓడించి మంచివారిని గెలిపించగలమని, బలమైన అవినీతి నిరోధక వ్యవస్థల్ని ఏర్పాటు చేసుకోగలమని ఇంకా వారు తమనుతాము విశ్వసించటం లేదు.

కానీ, అవినీతి పోతుందా అని నిరాశ అక్కర్లేదు. అది మానవస్వభావానికే విరుద్ధం కాబట్టి ఖచ్చితంగా పోతుంది. బ్రిటన్, అమెరికా వంటి దేశాలు కూడా 19వ శతాబ్దంలో మనలాగే అవినీతిలో కూరుకుపోయాయి. అక్కడ ఇలాంటి బహుముఖ పోరుతో తెచ్చిన సంస్కరణలతో అవినీతి అదుపులోకి వచ్చింది. రాష్ట్ర గవర్నర్ అయినా అవినీతికి పాల్పడితే అరెస్టుచేసి ఆస్తుల్ని జప్తుచేసే పరిస్థితి అక్కడుంది. అయితే ఆ దేశాలకంటే భారత్‌లో వైవిధ్యం, సంక్లిష్టతలుఎక్కువ కాబట్టి ఇంకొన్ని అదనపు కృషి, ఏర్పాట్లు అవసరమవుతాయి. కానీ అంతిమంగా ప్రజలు గందరగోళం, నిరాశను వీడి తమ బాధ్యతను సక్రమంగా నెరవేరిస్తుంటే, ఇవేవీ అసాధ్యాలు కావు. అమెరికాలో బానిసత్వం పోతుందని ఒకప్పుడు ఎవరూ కనీసం ఊహించేవారు కూడా కారు. కానీ ఇప్పుడు ఆ పేరు ఎత్తడానికి కూడా ఎవరూ ఇష్టపడరు. అలాగే మనదేశంలో మన తాతతండ్రుల కాలం నాడు లంచాలు ఇచ్చిన ఫోన్ కనెక్షన్ కోసమో, సిమెంటు పర్మిట్ల కోసమో ఇప్పుడు లంచాలు ఇవ్వాల్సిన పన్లేదు. సాంకేతిక పరిజ్ఞానం, పారదర్శకత పెరుగుతుండటం, ప్రజలలో చైతన్యం పెరుగుతుండటంతో కొంత మార్పు వస్తోంది. కానీ అదే ఊపులో పైన పేర్కొన్న పరిష్కారాల దిశగా కూడా కృషి చేస్తే సమూలంగా అవినీతిని కట్టడి చేయవచ్చు. సమాచార హక్కు చట్టాన్ని, న్యాయం వేగంగా అందించటం కోసం స్థానికంగా న్యాయస్థానాలను అందుబాటులో ఉంచే గ్రామన్యాయాలయాల చట్టాన్ని, రాజకీయ పార్టీల నిధుల సేకరణ, ఎన్నికలలో అభ్యర్థులు తమ వివరాలు సమర్పించాల్సిన చట్టాల్ని మీ అందరి సహకారంతో లోక్‌సత్తా సాధించి చూపింది గదా? ప్రతివ్యక్తీ తన జీవితంలో తానే హీరోనని భావించి, పక్కవారితో పోల్చుకోకుండా సరైన నిర్ణయాలతో వ్యవహరించటం మొదలుపెడితే ఖచ్చితంగా అవినీతి అంతమవుతుంది.

* * *

# లోక్‌సత్తా పార్టీ అభ్యర్థులు (తెలంగాణా)

| నియోజకవర్గం/జిల్లా | క్రసం | నియోజకవర్గం | అభ్యర్థి పేరు |
|---|---|---|---|
| మల్కాజ్‌గిరి | 1. | మల్కాజ్‌గిరి పార్లమెంటు | డా॥ జయప్రకాష్ నారాయణ్ |
| | 2. | మల్కాజ్‌గిరి | దిలీప్ శంకర్ రెడ్డి |
| | 3. | ఉప్పల్ | వెంకటేశ్వర్ రెడ్డి కల్లు |
| | 4. | ఎల్‌బి నగర్ | రాము దోసపాటి |
| | 5. | కుత్బుల్లాపూర్ | శివాజీ పోతూరి |
| | 6. | కూకట్‌పల్లి | కటారి శ్రీనివాసరావు |
| | 7. | కంటోన్మెంట్ | దాసరి రత్నం |
| | 8. | మేడ్చల్ | డా॥ జి.ఆర్. లింగమూర్తి |
| సికింద్రాబాద్ | 9. | సనత్‌నగర్ | హైమావతి సాగి |
| | 10. | జూబ్లీహిల్స్ | బి. సాంబిరెడ్డి |
| | 11. | ముషీరాబాద్ | పి. రోహిత్‌కుమార్ |
| | 12. | ఖైరతాబాద్ | దుర్గా రామచంద్రరావు |
| | 13. | అంబర్‌పేట్ | మెట్ల జగన్మోహన్ |
| | 14. | నాంపల్లి | కాంతిమతి |
| | 15. | సికింద్రాబాద్ | పుల్ల సునీతారాణి |
| చేవెళ్ళ | 16 | మహేశ్వరం | దేవీ ప్రసాద్ సముద్రాల |
| | 17. | రాజేంద్రనగర్ | కె. సోల్కర్ రెడ్డి |
| | 18. | శేరిలింగంపల్లి | గోర్తి శ్రీనివాస్ |
| నిజామాబాద్ | 19. | ఎల్లారెడ్డి | డా॥ రాం రెడ్డి మద్రి |
| | 20. | నిజామాబాద్ (అర్బన్) | దొడ్ల శేఖర్ |
| | 21. | కామారెడ్డి | భరద్వాజ్ వేద శ్రీ |
| | 22. | బాల్కొండ | అనంత బండారి |
| మెదక్ | 23 | పటాన్‌చెరు | సత్యనారాయణ |
| | 24. | సిద్ధిపేట | తుమ్మనపల్లి శ్రీనివాస్ |
| నల్గొండ | 25. | మిర్యాలగూడ | మారేపల్లి శ్రీనివాస్‌రెడ్డి |
| | 26. | కోదాడ | సాతులూరి గోవిందరావు |
| | 27. | తుంగతుర్తి | పుదురి శ్రీనివాస రావు |

| నియోజకవర్గం/జిల్లా | క్రసం | నియోజకవర్గం | అభ్యర్థి పేరు |
|---|---|---|---|
| వరంగల్ | 28. | వరంగల్ (పశ్చిమ) | చిదర చంద్రశేఖర్ |
| | 29. | వరంగల్ (తూర్పు) | జగదీశ్వర్ పేరల |
| | 30. | వర్ధన్నపేట్ | జట్టి రవి కుమార్ |
| | 31. | జనగామ్ | వరప్రసాద్ రావ్ ఎర్ర |
| | 32. | భూపాల్‌పల్లి | మహేశ్వరపు గట్టయ్య |
| కరీంనగర్ | 33. | కోరుట్ల | వాసం భూమానందం |
| | 34. | కరీంనగర్ | మామిండ్ల సందీప్‌కుమార్ |
| | 35. | హుస్నాబాద్ | బొల్లం రవి |
| అదిలాబాద్ | 36. | బెల్లంపల్లి | దండు రవీందర్ |
| ఖమ్మం | 37. | ఖమ్మం | రవిమారుత్ |
| | 38. | కొత్తగూడెం | కె. ఆంజనేయులు |
| హైదరాబాద్ | 39. | కార్వాన్ | మీసాల గోపాల్ సాయిబాబా |
| | 40. | మలక్‌పేట్ | అల్లేని బాబురావ్ |



జోతిరావు పూలే జయంతి సందర్భంగా లోక్‌సత్తా పార్టీ ప్రధాన కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి కటారి శ్రీనివాసరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లోక్‌సత్తా పార్టీ నేతలు నందిపేట రవీందర్, పి. భాస్కరరావు, కె. గీతామూర్తి, దోసపాటి రాము, తుమ్మనపల్లి శ్రీనివాస్, దుర్గా రామచంద్రరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లోక్‌సత్తా పార్టీ అభ్యర్థులు (ఆంధ్రప్రదేశ్)

| నియోజకవర్గం/జిల్లా | క్రసం | నియోజకవర్గం | అభ్యర్థి పేరు |
|---|---|---|---|
| శ్రీకాకుళం | 1. | పలాస | తమ్మినేని మాధవరావు |
| | 2. | ఆముదాలవలస | తమ్మినేని అన్నంనాయుడు |
| | 3. | రాజం (యస్సీ) | టి.ఎస్.బాబురావు |
| | 4. | శ్రీకాకుళం | పంచాది రాంబాబు |
| | 5. | ఎచ్చెర్ల | పైడి అమ్మినాయుడు |
| | 6. | ఇచ్చాపురం | గౌరీశ్వరి |
| | 7. | పాతపట్నం | మురళీకృష్ణ |
| విజయనగరం | 8. | విజయనగరం | వెంకటరమణ |
| | 9. | గజపతినగరం | డి. ఈశ్వర రావు |
| | 10. | చీపురుపల్లి | ఆర్. లక్ష్మినాయుడు |
| విశాఖపట్నం | 11. | విశాఖపట్నం(ఉత్తరం) | భీశెట్టి బాబ్జీ |
| | 12. | విశాఖపట్నం (తూర్పు) | అనిల్‌కుమార్ |
| | 13. | విశాఖపట్నం (పశ్చిమ) | రామన్ బుల్ల |
| | 14. | విశాఖపట్నం ( దక్షిణం) | చంద్రమౌళి |
| | 15. | గాజువాక | జంపాన శ్రీదేవి |
| | 16. | అనకాపల్లి | వి.నూకరాజు |
| తూర్పుగోదావరి | 17. | కాకినాడ సిటీ | వై.డి. రామారావు |
| | 18. | మండపేట | పి.వి.వి. రామకృష్ణ రావు |
| | 19. | రామచంద్రపురం | ఎం.బి.ఎస్. శాస్త్రి |
| | 20. | ముమ్మడివరం | పి. ప్రభాకర్ |
| | 21. | రాజమండ్రి రూరల్ | అత్తిలి రాజు |
| | 22. | రాజమండ్రి సిటీ | జల్ల రవి |
| పశ్చిమగోదావరి | 23. | ఏలూరు | సి.హెచ్. భీమేశ్వర రావు |
| | 24. | నర్సాపూర్ | నల్లా సూర్య చందర్ రావు |
| | 25. | నిడదవోలు | జీడిగుంట కృష్ణ |
| కృష్ణ | 26. | విజయవాడ (తూర్పు) | వి. భానుప్రకాష్ |
| | 27. | విజయవాడ (సెంట్రల్) | బి.అశోక్ కుమార్ |
| | 28. | విజయవాడ (పశ్చిమ) | జి. శివ ప్రసాద్ |
| | 29. | పెనమలూరు | జమీల్ అహ్మద్‌బైగ్ (మైనారిటీ) |
| | 30. | మచిలీపట్నం | నాగార్జున రావు |
| | 31. | అవనిగడ్డ | ఎన్. రాధాకృష్ణ మూర్తి |
| | 32. | పెడన | తిరుమాని ఏడుకొండలు |
| | 33. | జగ్గయ్యపేట | రాజ రమేష్ వర్మ |
| | 34. | నూజివీడు | ఏ. సురేష్ |

| నియోజకవర్గం/జిల్లా | క్రసం | నియోజకవర్గం | అభ్యర్థి పేరు |
|---|---|---|---|
| గుంటూరు | 35 | గుంటూరు (పశ్చిమ) | జె.ఐరామ్మూర్తి |
| | 36. | చిలకలూరిపేట | మాదాసు భానుప్రసాద్ |
| | 37. | మంగళగిరి | బొల్ల వేణు |
| | 38. | రేపల్లె | వి. శ్రీనివాస్ |
| | 39 | ఒంగోలు | జె. శివ లక్ష్మణ్ రెడ్డి |
| | 40. | సంతనూతలపాడు | వరికోటి ఆంజనేయులు |
| | 41. | చీరాల | జి. బాలసుబ్రహ్మణ్యం |
| | 42. | పర్చూరు | జె. ప్రవీణ్ కుమార్ |
| | 43. | కనిగిరి | టి.వి.కె. సుబ్బారావు |
| | 44. | మార్కాపురం | ఎస్. చంద్రశేఖర్ |
| | 45. | గిద్దలూరు | కె. వెంకటేశ్వర్లు |
| | 46. | కందుకూరు | బి. మహేంద్ర రెడ్డి |
| నెల్లూరు | 47. | నెల్లూరు సిటీ | వి.డి. రామానాయుడు |
| | 48. | నెల్లూరు రూరల్ | నెల్లూరు నర్సయ్య |
| | 49. | సూళ్ళూరుపేట | జె.వెంకటేశ్వర్లు |
| | 50. | కొవ్వూరు | పి. పుష్పలత |
| | 51. | సర్వేపల్లి | ఎ. అంకయ్య |
| | 52. | వెంకటగిరి | పి. శేఖర్ చౌదరి |
| | 53. | కావలి | జి. సతీష్‌కుమార్ రెడ్డి |
| చిత్తూరు | 54. | తిరుపతి | ఎం.సిద్ధయ్యనాయుడు |
| | 55. | తంబళ్ళపల్లి | ఎస్. సరవన కుమార్ |
| | 56. | మదనపల్లి | ఎస్. జయచందర్ రెడ్డి |
| | 57. | నగరి | పోతుగుంట విజయ్‌బాబు |
| | 58. | శ్రీకాళహస్తి | విజయ్ కిరణ్ |
| | 59. | చిత్తూరు | జైకుమార్ |
| కర్నూలు | 60 | నంద్యాల | జె.శౌరిరెడ్డి |
| | 61. | ఎమ్మిగనూరు | కె. వసంతకుమార్ |
| | 62. | శ్రీశైలం | బన్నురు అమీనుద్దీన్ |
| | 63. | ఆలూరు | జి. నాగార్జున |
| | 64. | కర్నూలు | కె. ఓంకార్ |
| అనంతపురం | 65. | అనంతపురం అర్బన్ | ఎస్.కె. ఇస్మాయిల్ |
| | 66. | ధర్మవరం | సరస్వతమ్మ |
| | 67. | సింగనమలై | నాగేంద్ర |
| | 68 | రాయదుర్గం | బి. బాబు |
| | 69. | గుంతకల్లు | కె.రామ్మోహన్ |
| కడప | 70 | రాజంపేట్ | చంద్రశేఖర్ యాదవ్ |
| | 71. | ప్రొద్దుటూరు | సూర్యనారాయణ |
| | 72. | కడప | గంప తిరుపతి |

# బుల్లి తెర నటుల 'సత్తా'

లోక్‌సత్తా జాతీయ అధ్యక్షుడు, మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి డాక్టర్ జయప్రకాష్ నారాయణ్‌ని, కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గం లోక్‌సత్తా అభ్యర్థి కటారి శ్రీనివాసరావుని గెలిపించాలని కోరుతూ బుల్లితెర నటులు ప్రచారం నిర్వహించారు. ఇందులో నటులు ప్రభాకర్, కౌశిక్, పవన్‌సాయి, సుమిత్, చక్రి, భార్గవ్, అవినాష్, సమీర, అనసూయ, అమూల్య తదితరులు పాల్గొన్నారు. మూసాపేట్ డివిజన్ పరిధిలోని




ఇంటింటికీ తిరిగిన వీరు అవినీతి రహితంగా ప్రజాసేవకు అంకితమైన లోక్‌సత్తాని గెలిపించాలని స్థానికులను కోరారు. వారితోపాటు జేపీ, కటారి బస్తీల్లో పర్యటించి తమను భారీ మెజారిటీతో గెలిపిస్తే చేపట్టే కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా జేపీ మాట్లాడుతూ విద్యుత్, ఉపాధి, వైద్యం అందించటం ప్రజా ప్రతినిధుల ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు. అయితే ఎన్నికల్లో గెలిచిన నేతలు తమ స్వార్థ ప్రయోజనాలకే పరిమితమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని మార్చటం కోసం లోక్‌సత్తాని గెలిపించాలని కోరారు. పార్టీ నాయకుల ఎన్. శ్రీనివాసన్, గంగాభవానీ, బాదినేని ప్రసాద్, పేరిచర్ల భవాని, రాజేశ్వరి, లావణ్య, సత్యనారాయణ, పద్మ, వంశీ పాల్గొన్నారు.

**చర్యలు తీసుకోవాలి.**

**శామీర్‌పేట :** జవహర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన చెత్త డంపింగ్ యార్డులో ముందస్తు చర్యలను పాటించకపోవటం వల్లే అత్యధిక స్థాయిలో వ్యర్థాలు కలుషితమయ్యాయని, భూగర్భ జలాలు పాడైపోయినట్టు లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు, మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి జయప్రకాష్ నారాయణ్ ఆరోపిస్తూ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. శామీర్‌పేట మండలం జవహర్‌నగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అంబేద్కర్‌నగర్, చెన్నాపూర్, బాలాజీనగర్, వివిధ కాలనీల మీదుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన ఈ చెత్త డంపింగ్ యార్డు పట్ల ఆధునిక పద్దతులను, డి కంపోస్ వంటి చర్యలను పాటించనందువల్ల జవహర్‌నగర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కలుషితమైన వాతావరణం, నీరుతో రోగాల బారిన పడుతూ ఎన్నో అవస్థలకు గురవుతున్నారని ఆరోపిస్తూ ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ చెత్త డింపింగ్ యార్డుతో సీలింగ్, క్యాపింగ్ పద్ధతులను పాటించకపోవడం వల్ల ప్రజలకు హానికరంగా మారిందని ఆయన చెప్పారు. చెత్త డంపింగ్ యార్డుకు క్యాపింగ్ సిస్టం లేకపోవడం వల్ల వర్షపు నీరుతో మరింత కలుషితమైందని ఆరోపిస్తూ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ డంపింగ్ యార్డు చెత్తతో శాస్త్రీయమైన పద్ధతులను పాటిస్తూ విద్యుత్తు, ఎరువులను తయారుచేయవచ్చునని ఆయన చెప్పుకొచ్చారు.

* * *

# ఎన్నికల సమయంలో రాజకీయ కుట్రలా ఉందిది, ఆరోపణలపై ఎటువంటి విచారణకైనా లోక్‌సత్తా సిద్ధం: జేపీ

అనురాగ్ కేజ్రీవాల్‌పై స్టింగ్ ఆపరేషన్ నేపథ్యంలో లోక్‌సత్తా పార్టీపై వచ్చిన ఆరోపణల మీద భారత ఎన్నికల సంఘం లేదా సీబీఐ లేదా ఢిల్లీ పోలీసుతో ఎటువంటి విచారణకైనా సిద్ధమని లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ ఆదివారం ప్రకటించారు.

క్షమార్హంకాని విధంగా ప్రవర్తించినందుకు, స్టింగ్ ఆపరేషన్ బైటపడ్డ వెంటనే లోక్‌సత్తా పార్టీ ఢిల్లీ యూనిట్ అధ్యక్షుడు అనురాగ్ కేజ్రీవాల్‌ను పదవి నుంచి పార్టీ బహిష్కరించిందని జేపీ స్పష్టంచేశారు.

లోక్‌సత్తా ఇంత బాధ్యతాయుతంగా స్పందించినా మీడియాలోకి ఒక వర్గం, ఛానళ్లు లోక్‌సత్తా ప్రతిష్ఠను దెబ్బతీసే రీతిలో వ్యవహరించటాన్ని జేపీ తీవ్రంగా నిరసించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో లోక్‌సత్తావిశ్వసనీయతను దెబ్బతీసేందుకు ఇదో రాజకీయ కుట్రలా కనిపిస్తోందని అన్నారు.

పార్లమెంటులో ఒక్క సభ్యుడు కూడా లేకుండా లోక్‌సత్తా ఈదేశంలో అనేకరంగాలలో అనేక మౌలిక సంస్కరణల్ని సాధించిన అసమాన గుర్తింపును తెచ్చుకుందని జేపీ గుర్తుచేశారు. భారతదేశంలో కొత్త రాజకీయాన్ని ప్రతిష్ఠించి సమూల మార్పును సాధించేందుకు ఒక చారిత్రక అవసరంగా లోక్‌సత్తా చేస్తున్న కృషిని అడ్డుకునేందుకు చేసే ఇటువంటి ప్రయత్నాలను ఖచ్చితంగా అధిగమించి ముందుకెళ్తామన్నారు.

తన 34 ఏళ్ల ప్రజాజీవితంలో ఎటువంటి తప్పూ చేయలేదు కాబట్టే తన మీద ఎటువంటి పరోక్ష ఆరోపణను కూడా చేసే సాహసాన్ని ఎవరూ చేయలేకపోయారని జేపీ అన్నారు.

అంతకుముందు, లోక్‌సత్తా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురేంద్ర శ్రీవాస్తవ ఢిల్లీలో ఒక ప్రకటన విడుదల చేస్తూ, గత 18 ఏళ్లుగా లోక్‌సత్తా పార్టీ చెబుతున్న, నిబద్ధతతో అనుసరిస్తున్న నైతిక ప్రవర్తనా నియమావళిని, నిబంధనల్ని యథేచ్ఛగా ఉల్లంఘించిన పార్టీ ఢిల్లీ విభాగం మాజీ అధ్యక్షుడు అనురాగ్ కేజ్రీవాల్‌ను తక్షణం పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి కూడా తొలగిస్తున్నట్టు తెలిపారు. ఢిల్లీ రాష్ట్ర విభాగపు వర్కింగ్ కమిటీ, ఎగ్జిక్యూటివ్ కమిటీని రద్దు చేసి, లోక్‌సత్తా యువనేతలతో ఐదుగురు సభ్యుల తాత్కాలిక ప్యానల్‌ను పార్టీ వ్యవహారాలు చూసేందుకు ఏర్పాటు చేసినట్టు ప్రకటించారు.

బ్యాంకింగ్ రంగంలో పనిచేస్తున్న 29 ఏళ్ల అచ్యుత్ కల్లాని ప్యానల్‌కు కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. పరిశోధనారంగంలో ఉన్న సిద్ధార్థ పన్వర్ (30), కార్పొరేట్ వృత్తినిపుణుడు హేమంత్ చందక్ (33), న్యాయవాది దుష్యంత్ అరోరా (26), ఎంటర్‌ప్రెన్యూర్ అనూజ్ మిద్ధా (26) ప్యానల్‌లో ఇతర సభ్యులుగా ఉంటారు.

కొన్ని స్వార్థ శక్తుల ప్రయోజనాలు నెరవేర్చటం కోసం లోక్‌సత్తా పార్టీ నాయకత్వాన్ని సైతం ప్రభావితం చేయగలనని ఒక న్యూస్ ఛానల్ స్టింగ్ ఆపరేషన్‌లో అనురాగ్ కేజ్రీవాల్ చెప్పిన నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నారు. ఇతర పార్టీ అవకాశాల్ని దెబ్బతీయటానికి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో డమ్మీ అభ్యర్థులను నిలబెట్టేందుకు కూడా కేజ్రీవాల్ సంసిద్ధత వ్యక్తంచేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో పార్టీకి అవసరమైన నిధుల గురించి కూడా ప్రస్తావించారు. హైదరాబాద్ మల్కాజిగిరి లోక్‌సభ స్థానానికి పోటీలో ఉన్న లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ ముందంజలో ఉన్న సంగతి తెలిసిందే.

లోక్‌సత్తా పార్టీ ప్రతిష్ఠను, భారతదేశ ప్రయోజనాల కోసం లోక్‌సత్తా పార్టీ చేస్తున్న కృషిని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తూ తప్పుడు వ్యాఖ్యలు చేసినందుకు కేజ్రీవాల్‌ను సస్పెండ్ చేయాలని నిర్ణయించినట్టు సురేంద్ర శ్రీవాస్తవ తెలిపారు. కేజ్రీవాల్ మీద ఇతర చర్యలు తీసుకునే అవకాశాలను కూడా పరిశీలిస్తున్నట్టు చెప్పారు.

ఈ ఆపరేషన్ బైటపడిన వెంటనే అనురాగ్ కేజ్రీవాల్‌ను పార్టీ ఢిల్లీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి, జాతీయ స్టీరింగ్ కమిటీ నుంచి రాజీనామా చేయమని కోరామన్నారు. ప్రజాజీవితంలో లోక్‌సత్తా పార్టీ పాదుకొల్పిన అనుసరణీయ ప్రమాణాలకనుగుణంగానే ఈ బహిష్కరణ ఉందన్నారు.

లోక్‌సత్తా పార్టీ సమున్నత నైతిక ప్రమాణాలకు, మౌలిక ఆదర్శాలకు విరుద్ధంగా వ్యవహరించే వారిని ఎటువంటి పరిస్థితులలోనూ పార్టీ ఉపేక్షించదన్న సందేశాన్ని నిర్ద్వంద్వంగా పంపేందుకే ఈ చర్య తీసుకున్నామన్నారు.

స్వార్థ శక్తుల ప్రయోజనాల కోసం డమ్మీ అభ్యర్థులను నిలబెడతాం, పార్లమెంటరీ కార్యకలాపాలను భగ్నం చేస్తాం అని కేజ్రీవాల్ చెప్పిన మాటలు అర్థంపర్థం లేనివని సురేంద్ర శ్రీవాస్తవ అన్నారు. లోక్‌సత్తా పార్టీలో అభ్యర్థుల ఎంపిక కేవలం ఒక వ్యక్తి చేతిలో ఉండదని, ఇక చట్టసభలలో లోక్‌సత్తా తీరు గురించి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో సభ్యునిగా జయప్రకాష్ నారాయణ్ ట్రాక్‌రికార్డే చెబుతుందని అన్నారు.

"మంచి రాజకీయాలకు మూలకర్తగా లోక్‌సత్తాను బలోపేతం చేసిన లోక్‌సత్తా పార్టీ సభ్యుల, వలంటీర్ల నిస్వార్థ సేవల్ని ఇటువంటి చర్యలు అపహాస్యం చేస్తాయి. భారత రాజకీయాలలో సానుకూల మార్పునకు వేదికగా, చోదకశక్తిగా లోక్‌సత్తా పార్టీ తన స్వభావాన్ని, గుర్తింపును ఎప్పుడూ కాపాడుకుంటుంది. ఈ విషయంలో పార్టీ మద్దతుదారులంతా నిశ్చింతగా ఉండవచ్చు. ప్రజాజీవితంలో నిబద్ధతతకు వ్యక్తిగత నిజాయతీ అనివార్యమని లోక్‌సత్తా పార్టీ బలంగా విశ్వసిస్తుంది" అని సురేంద్ర శ్రీవాస్తవ అన్నారు.

దేశ ప్రయోజనాలకనుగుణంగా ఉండే విధానాలను ఎవరు ప్రతిపాదించినా లోక్‌సత్తా పార్టీ వాటిని ఎప్పుడూ సమర్థించిందని, ఇక ముందు కూడా అలాగే వ్యవహరిస్తుందని అని శ్రీవాస్తవ అన్నారు. సమాచార హక్కు, ఎన్నికల నిధుల సేకరణ, అభ్యర్థుల వివరాలు బైటపెట్టటం, లోక్‌పాల్, పౌరసేవల్ని హక్కుగా అందించే రైట్ టూ సర్వీసెస్, జాతీయ జ్యుడీషియల్ కమిషన్ వంటి దేశ రాజకీయాల్ని, పాలనను ప్రక్షాళన చేసే కీలక చట్టాలను తీసుకొచ్చేందుకు లోక్‌సత్తా పార్టీ అన్ని ప్రధాన పార్టీలతోనూ కలిసి పనిచేసిందన్నారు.

తనకొచ్చే విరాళాల వివరాలను ఆడిట్ చేసి ప్రపంచవ్యాప్తంగా ఎవరైనా తెలుసుకునేందుకు వీలుగా వెబ్‌సైట్‌లో పెట్టిన తొలిపార్టీ భారతదేశంలో లోక్‌సత్తాయేనని, పార్టీకి ఇచ్చే విరాళాలను చెక్కు ద్వారానే తీసుకుని ఆదాయపన్ను రాయితీని కల్పిస్తోందని, వివరాలను ఎవరైనా తనిఖీ చేసుకోవచ్చని సురేంద్ర శ్రీవాస్తవ అన్నారు. ■

## వ్యవసాయ శాస్త్రవేత్తల్ని, రైతులకు ఆదాయాన్నిచ్చే విధానాల్ని ప్రోత్సహించటమే ఆలపాటికి నిజమైన నివాళి: జేపీ

ఆలపాటి అప్పారావు మృతితో ఒక గొప్ప వ్యవసాయ శాస్త్రజ్ఞుడ్ని, రైతు బాంధవుడ్ని, దేశభక్తుడ్ని కోల్పోయామని లోక్‌సత్తాపార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ అన్నారు. ఉత్తరాంధ్రలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జేపీ, ఆలపాటి మరణం పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.

మనదేశంలో హరిత విప్లవానికి నాంది పలికిన శాస్త్రవేత్తలలో ఆలపాటి కూడా ఒకరని జేపీ అన్నారు. అపార మేధాసంపత్తి, జ్ఞానసంపద ఆలపాటి సొంతమని, అయినా కూడా పూర్తిగా నిగర్విగా, నిరాడంబరునిగా జీవించారన్నారు. జీవితమంతా వ్యవసాయరంగానికి, రైతులకు చిత్తశుద్ధితో అంకితం చేశారన్నారు. బయోటెక్నాలజీ వంటి ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానాన్ని పెంచటం, రిటైల్ చైన్లు అందుబాటులోకి తేవటం ఇలా ప్రతి అంశంలో రైతులకు ఆదాయాన్ని పెంచేందుకు జీవితం చివరి వరకూ ఆలపాటి కృషి చేశారన్నారు. రైతుల కోసం లోక్‌సత్తా చేసిన పోరాటాలలో ఎన్నోసార్లు ఆలపాటి సలహాల్ని, మద్దతుని ఇచ్చి ఆశీర్వదించారన్నారు. వ్యక్తిగతంగా ఆలపాటి అప్పారావు తనకు 34 ఏళ్లుగా తెలుసని గుర్తుచేసుకున్నారు. ఆలపాటి కుటుంబ సభ్యులకు, అశేష శిష్యగణానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయనలాంటి శాస్త్రజ్ఞుల్ని, ఆంక్షలు లేకుండా రైతులకు ఆదాయాన్ని పెంచే విధానాల్ని ప్రోత్సహించటమే ఆలపాటికి మనమిచ్చే నిజమైన నివాళి అని జేపీ అన్నారు.

**ఆలపాటి భౌతికకాయానికి లోక్‌సత్తా పార్టీ నేతల శ్రద్ధాంజలి**

జేపీ తరపున లోక్‌సత్తా పార్టీ రైతు విభాగం రాష్ట్ర కన్వీనర్ పి.భాస్కరరావు, తెలంగాణ కో కన్వీనర్ వి.విజయేందర్ రెడ్డి విజయనగర్ కాలనీలోని ఆలపాటి స్వగృహంలో ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆలపాటి కుటుంబసభ్యులకు సానుభూతిని తెలిపారు.

# హైదరాబాద్‌ను దెబ్బతీసే కేసీఆర్ విద్వేష రాజకీయాన్ని సహించం: లోక్‌సత్తా

ప్రజలలో విద్వేషాలను, హింసను రెచ్చగొట్టి బలిపశువుల్ని చేసైనాసరే ... ఎన్నికలలో ఓట్లు, సీట్లు సాధించుకోవాలనే దుష్ట రాజకీయ ఎత్తుగడతోనే రాష్ట్ర విభజన నేపథ్యంలో ఉద్యోగులకు ఆప్షన్లు ఉండవు, వీటిని అడ్డుకోవటం కోసం అవసరమైతే మరో ఉద్యమం చేస్తానని టీఆర్ఎస్ అధ్యక్షుడు కె. చంద్రశేఖర రావు మళ్లీ మాట్లాడుతున్నారని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కటారి శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర విభజన బిల్లు పాసైందని, విధివిధానాలను నిపుణులు నిర్ణయిస్తున్నారని, ఈ సమయంలో తిరిగి విద్వేషాలను రెచ్చగొట్టటం వల్ల హైదరాబాద్‌లో సామరస్య వాతావరణం దెబ్బతింటుందని, దీనివల్ల తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతినే ప్రమాదముందని హెచ్చరించారు.

పార్టీ రైతు విభాగం రాష్ట్ర కన్వీనర్ పి. భాస్కరరావుతో కలిసి కటారి శుక్రవారం ఇక్కడ లోక్‌సత్తా పార్టీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర విభజన హైదరాబాద్ వల్లే జటిలమైందని, హైదరాబాద్‌లో భద్రత, ఆదాయం, ఉద్యోగావకాశాల విషయంలోనే చాలామంది ఆందోళన చెందారని, ఆర్థికకేంద్రంగా ఉన్న హైదరాబాద్‌లో శాంతిసామరస్యాలను పెంచి ఆర్థిక కేంద్రంగా తయారుచేయటం వల్ల తెలంగాణకు ఎంతో లాభమని, తెలంగాణ పట్ల ఏమాత్రం ప్రేమ ఉన్నా కేసీఆర్ ఇటువంటి విద్వేషాల్ని రెచ్చగొట్టే ప్రకటనల్ని, కార్యక్రమాల్ని మానుకోవాలని అన్నారు. కొద్దిమంది ఉద్యోగులను బూచిగా చూపి, పరిమితమైన ప్రభుత్వోద్యోగాలను ఎరగా వేసి ఓట్లు గుంజుకునేందుకు ప్రయత్నించటం తగదని, ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి, ఇక్కడి సామరస్య వాతావరణానికి ఆటంకం కలిగించే ధోరణుల్ని లోక్‌సత్తా చూస్తూ ఊరుకోదన్నారు. అలాగే తన పిల్లలు రాజకీయాల్లో ఉంటే తప్పేంటి అని తొలుత రాచరిక ధోరణితో ప్రశ్నించిన కేసీఆర్ ఇప్పుడు తన కుటుంబ రాజకీయానికి వ్యతిరేక పవనాలు వీస్తుండటంతో, కొడుకైనా, బిడ్డయినా అవినీతికి పాల్పడితే జైలుకు పంపుతానంటూ మాట్లాడుతున్నారని, రాజకీయ అవినీతి అంతానికి లోక్‌సత్తా చేస్తున్న బహుముఖ పోరాటానికి తెరాసలాంటి పార్టీలు ఇప్పటికైనా ఏదోకరీతిలో స్పందించటం సంతోషకరమన్నారు.

కేసీఆర్‌లాగే తెలుగుదేశం అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు కూడా ఇప్పుడు లోక్‌సత్తా భాష వాడుతున్నారని, ప్రజలే ప్రభువులు, పాలకులు సేవకులే అనే లోక్‌సత్తా నినాదం బాటలో కూలీ నెం.1గా సేవలందిస్తానని చెబుతున్నారని కటారి అన్నారు. ఒకవైపు రుణమాఫీ, తాత్కాలిక తాయిలాలు ఇస్తూనే మరోవైపు విద్య, ఆరోగ్యం, అవినీతి అంతం వంటి అంశాలపై పైపైనయినా మాట్లాడుతున్నారన్నారు. రాజకీయ ఎజెండాను మార్చాలని 18ఏళ్లుగా లోక్‌సత్తా చేస్తున్న ప్రయత్నాలు ఇప్పుడిప్పుడే కొంత సత్ఫలితాలనిస్తున్నాయని, అయితే ఎవరి విధానాలు అసలైనవో, ఎవరివి ఒట్టి అనుకరణలో గుర్తించి ప్రజలు నిజమైన మార్పును తెచ్చే పార్టీకే ఓటు వేయాలని కోరారు.

కాగా, లోక్‌సత్తా పార్టీలో చేరి కర్నూలు జిల్లా పాణ్యం నుంచి డబ్బు, మద్యం పంచకుండా ఎన్నికలలో పోటీచేస్తానని చెప్పి కొన్ని క్రైస్తవ సంఘాల ద్వారా పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్‌ని ఈరోజు ఉదయం కలిసిన తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ విభాగ రాష్ట్ర అధ్యక్షుడు డేవిడ్ శాంత రాజ్ గడ్డల ఆఖరి నిముషంలో ఏవో కారణాలతో పార్టీ కార్యాలయానికి రాలేదని, బహుశా ఆయన మీద ఒత్తిడులు పనిచేసి ఉండవచ్చని కటారి వ్యాఖ్యానించారు.

### ఎన్నికల సంఘం ఇంకా పకడ్బందీగా వ్యవహరించాలి

ఎన్నికలలో అక్రమ ధన రాజకీయాలకు మొత్తం భారతదేశానికే నమూనాగా పేరుమోసిన తెలుగునాట ఈ సార్వత్రిక ఎన్నికలలో నల్ల డబ్బు పాత రికార్డులను బద్దలు కొడుతూ ప్రవహిస్తోందని, ఇప్పటివరకూ పట్టుకున్న రూ.103 కోట్లు కేవలం 1 శాతం మాత్రమేనని శ్రీనివాసరావు అన్నారు. ఇతర పార్టీలవారిని, ఓట్లను కొనుగోలు చేయటానికి దొడ్డిదారిన ఈ డబ్బును తరలిస్తున్నారని, మాజీ మంత్రి భార్య వద్ద కూడా లెక్కలు చూపని డబ్బు పట్టుబడిందని అన్నారు. ఇక రాబోయే రోజుల్లో డబ్బు వరదలా పారుతుందని, నిజాయతీగా ప్రచారం చేసే పార్టీలకు మరింత వెసులుబాటును కల్పిస్తూ, అక్రమ ధన రాజకీయాలకు తెగబడుతున్న పార్టీలను అడ్డుకునేందుకు ఎన్నికల సంఘం ఇంకా పకడ్బందీగా వ్యవహరించాలని కటారి శ్రీనివాసరావు కోరారు. ■

# కేంద్రంలో కొత్త ప్రభుత్వం టైటానియం కుంభకోణంపై వెంటనే స్పందించాలి, అవినీతి నిరోధక, విదేశీ ఖాతా చట్టాల్ని మార్చాలి: జేపీ



ప్రస్తుతం రాష్ట్రంలో టైటానియం ఖనిజ కుంభకోణం బైటపడటానికి మూలమైన అవినీతి నిరోధక చట్టం అమెరికాలో రావటానికి నాలుగు నెలలు పడితే, ఉన్నతస్థాయి రాజకీయ అవినీతి కేసుల్ని ప్రత్యేక కోర్టుల్లో విచారించి, రుజువైతే కఠిన శిక్షల్ని విధించటంతోపాటు వారి మొత్తం ఆస్తుల్ని కూడా జప్తు చేసే విధంగా 2009లో లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అసెంబ్లీ ముందుంచిన బిల్లు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష తెదేపా సహకరించకపోవటం వల్ల ఇప్పటివరకూ చట్టం కాలేదని లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ అన్నారు. అవినీతిపై సాంప్రదాయ పార్టీలది డ్రామాలేనని, కేవలం ఎన్నికల వేళ ఆరోపణలు చేసి రాజకీయ లబ్ధి పొందుదామన్న మోసపూరిత ధోరణే తప్ప అవినీతి అంతం ఆ పార్టీలకు సుతరామూ ఇష్టం లేదన్నారు. రాజకీయ అవినీతి సర్వసామాన్యమే అన్నట్టు వ్యవహరిస్తూ అవినీతిని అంతం చేస్తామనటం హాస్యాస్పదమని, రూ. 50–100 కోట్లకు సీట్లు అమ్ముకున్నవారు అవినీతి అంతం గురించి మాట్లాడటం తప్ప ఎలా చేసి చూపగలరని అన్నారు.

1970లలో వాటర్‌గేట్ కుంభకోణం నేపథ్యంలో వచ్చిన నైతిక విప్లవం వల్ల విదేశాల్లో లంచాలివ్వటాన్ని నేరంగా చేస్తూ చర్చోపచర్చలు జరిగినా కూడా అమెరికా కేవలం నాలుగునెలల్లో చట్టాన్ని తెచ్చిందని, దాని వల్లే ఈవేళ టైటానిక్ కుంభకోణం తెలిసిందని జేపీ అన్నారు. అదేతీరుగా లోక్‌సత్తా ప్రతిపాదించిన చట్టాన్ని 2009లోనే చేసి ఉంటే, రాష్ట్రంలో అనేక కుంభకోణాలు బట్టబయలై ఉండేవని, అవినీతి పరుల ఆటకట్టించి ఈ ఎన్నికలలో నల్ల ధనప్రవాహాన్ని నివారించగలిగి ఉండేవారమని అన్నారు. మన దర్యాప్తు, న్యాయవ్యవస్థల పట్ల మనకు నమ్మకం లేకపోయినా స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన అమెరికా న్యాయవ్యవస్థ పరిధిలో విచారణ జరుగుతున్నందున టైటానియం కుంభకోణాన్ని ఒక అవకాశంగా తీసుకుని మన అవినీతి నిరోధక చట్టాల్ని ప్రక్షాళన చేయాలని, విదేశాలకు డబ్బు తరలించే ప్రయత్నాలకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. కేంద్రంలో కొత్తగా ఏర్పడే ప్రభుత్వం ఏదైనా తక్షణం ఈ కేసును చేపట్టాలని, లోక్‌సత్తా ప్రతిపాదించిన బలమైన చట్టాన్ని కేంద్రంలో, రాష్ట్రంలో తెచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. కనీసం ప్రతి రాష్ట్రంలో ఏడాదికి 10 అవినీతి కేసుల్ని ఈ చట్టం పరిధిలో ప్రత్యేక కోర్టుల్లో విచారించి కఠిన శిక్షల్ని విధించి, ఆస్తుల్ని జప్తు చేయాలన్నారు.

టైటానియం కుంభకోణంపై లోక్‌సత్తా పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ బండారు రామ్మోహనరావుతో కలిసి జయప్రకాష్ నారాయణ్ ఇక్కడ పార్టీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో టైటానియం ఖనిజ వనరుల కేటాయింపు విషయంలో 18.5 మిలియన్ డాలర్ల లంచాల బేరసారాలు చేసినట్టు ఎంపీ, దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి సలహాదారు కె.వి.పి రామచంద్రరావు తదితరులపై ప్రాథమిక సాక్ష్యాలతో వచ్చిన ఆరోపణలలో కేవలం అవినీతి కోణమేకాకుండా విదేశీ ఖాతాలకు అక్రమ సంపాదనను తరలించే కోణం కూడా ఉందన్నారు. మనదేశానికి సంబంధించిన సుమారు 30లక్షల కోట్ల నల్లధనం విదేశీ ఖాతాల్లో ఉందని, ఏటా రూ. 4లక్షల కోట్లు రహస్యంగా విదేశాలకు తరలివెళ్తున్నట్టు విశ్వసనీయ సమాచారమన్నారు. మనదేశం నుంచి విదేశాలకు తరలివెళ్లిన డబ్బును వెనక్కి రప్పించాలని, విదేశీ మారకద్రవ్యలోటుని పూడ్చుకోవటమే కాకుండా యువతకు ఉపాధినందించేందుకు, అనేక మౌలికవసతుల ఏర్పాటుకి ఇది ఉపయోగపడుతుందని అన్నారు. కొత్త ప్రభుత్వం దేశీయంగా అవినీతి కట్టడికి బలమైన సంస్థాగత ఏర్పాట్లతో పాటు ఇక ముందు అలా డబ్బు విదేశాలకు తరలివెళ్లకుండా కూడా చట్టాల్ని కఠినతరం చేయాలన్నారు.

అక్రమంగా లైసెన్సుల్ని జారీ చేసినందుకు 2 జీ స్పెక్ట్రం లైసెన్సులకు వ్యతిరేకంగా లోక్‌సత్తా మరికొందరితో కలిసి సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి 122 లైసెన్సుల్ని రద్దుచేయించిందని, లంచమిచ్చినవారందరూ దివాళా తీసే పరిస్థితి వచ్చిందని, ఆ తర్వాత వేలం పాట ద్వారా ప్రభుత్వానికి రూ.50,000 కోట్ల ఆదాయం సమకూరిందని అన్నారు. ప్రకృతి వనరుల్ని ఇష్టమొచ్చినట్టు కాకుండా బహిరంగ వేలం పాటల ద్వారా మాత్రమే కేటాయించే విధంగా గనులు, ఖనిజాల చట్టాన్ని కూడా సవరించటం కూడా అవినీతి అంతానికి కీలకమన్నారు.

వైకాపా నేత శోభా నాగిరెడ్డి దుర్మరణం పట్ల జేపీ దిగ్భ్రాంతిని, తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. ఆమె అందరితో సఖ్యంగా మెలిగేవారని, రాజకీయ విభేదాలకు అతీతంగా ఒక సోదరిలా మెలిగేవారని అన్నారు. అసెంబ్లీలో ప్రతి విషయంలో కూడా ఏం చేస్తే బాగుంటుందని సలహా అడిగే వారని అన్నారు. అలాంటి నేతను కోల్పోవటం బాధాకరమన్నారు. శోభా నాగిరెడ్డి కుటుంబంతో తనకు ఎన్నో ఏళ్లుగా పరిచయం ఉందని, ఎంతో విషాదంలో ఉన్న ఆమె కుటుంబ సభ్యులకు లోక్‌సత్తా తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నామని చెప్పారు.

మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ ప్రజలు పెద్దఎత్తున నైతిక విప్లవంలా స్పందిస్తున్నారని, ధర్మానికి, ధనానికి మధ్యజరుగుతున్న పోరాటంలో లోక్‌సత్తా ధర్మపోరాటానికి కులం, మతం, ప్రాంతం, చివరికి పార్టీలకతీతంగా కూడా మద్దతు పలుకుతున్నారని జేపీ అన్నారు. అవినీతికి మూలమైన రాజకీయ అవినీతి పట్ల ప్రజలలో తీవ్ర ఆగ్రహావేశాలున్నాయని, 2జీ, ఇనుము, బొగ్గు, టైటానియం వంటి కుంభకోణాలతో దేశసంపదను నాశనం చేస్తున్నారనే బాధ వారిలో కనిపిస్తోందని, ప్రక్షాళనకు వారు సిద్ధమవుతున్నారని అన్నారు. మల్కాజిగిరి మార్పునకు కార్యక్షేత్రంగా ఉందని, దేశవ్యాప్తంగా ఇలాంటి మార్పు వచ్చి తక్కువ ఖర్చుతో సమర్థులు, నిజాయతీపరులు ఎన్నికయ్యే విధంగా ఎన్నికల సంస్కరణలు తెచ్చి దామాషా ఎన్నికల వ్యవస్థను తెచ్చేందుకు కూడా లోక్‌సత్తా కృషి చేస్తోందన్నారు.

పవన్ కళ్యాణ్ మీకు ప్రచారం చేయకపోవటం వల్ల నష్టమనుకుంటున్నారా అని అడగ్గా, ఎన్నికల వల్ల జేపీకి లాభమూ నష్టమూ ఉండదని, ఎన్నికలు ఓటు వేసే వారి కోసం, వారి బిడ్డల భవిష్యత్తు కోసమని, తమ కోసం అత్యుత్తమ అభ్యర్థికి మల్కాజిగిరి ప్రజలు ఓటు వేస్తారని జయప్రకాష్ నారాయణ్ విశ్వాసం వ్యక్తం చేశారు. లోక్‌సత్తా పార్టీ నేతలు డా॥ పాండురంగారావు, వి. విజయేందర్ రెడ్డి, మహ్మద్ గౌస్ కూడా సమావేశంలో పాల్గొన్నారు. ■



# ధర్మం వైపు నిలబడండి... లోక్‌సత్తాని గెలిపించండి ఓటర్లకి సిరివెన్నెల సీతారామశాస్త్రి బహిరంగ లేఖ

**లోక్‌సత్తా పార్టీ తరపున ఇప్పటికే ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ అభిమాని, ప్రముఖ సినీ గేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి రాష్ట్ర ఓటర్లకు ఒక బహిరంగ లేఖ రాశారు. సిరివెన్నెల లేఖను లోక్‌సత్తా పార్టీ వర్గాలు ఇక్కడ మీడియాకు విడుదల చేశాయి: ప్రజలకు సిరివెన్నెల సీతారామశాస్త్రి బహిరంగ లేఖ యధాతథంగా:**

"కౌరవులకే మెజారిటీ ఉంది కదా అని కృష్ణుడు వారి పక్కన చేరిపోయి ఉంటే..
సైన్యం లేదుకదా అని రాముడు రావణుడిపై యుద్ధం చేయకుండా ఉంటే..
ధర్మం నిలబడేదా? న్యాయం గెలిచేదా?
ఎన్ని కష్టాలు వచ్చినా.. ఎన్ని అడ్డంకులు ఎదురయినా ఎంతోమంది త్యాగమూర్తులు నీతి కోసం,
న్యాయం కోసం, ధర్మం కోసం, ప్రజల హక్కుల కోసం పోరాడారు.. ధర్మాన్ని నిలబెట్టారు...
మరి ఇప్పుడు మనమేం చేస్తున్నాం?
ధర్మాన్ని రక్షించడమంటే గుడికెళ్లి కొబ్బరికాయ కొట్టడం మాత్రమే కాదు, మసీదులో, చర్చిలో, గురుద్వారాలో ప్రార్థనలు చేయడం మాత్రమే కాదు.. మనం ధర్మం వైపు నిలబడాలి..
కబ్జాదారులకి, రౌడీలకి, అవినీతిపరులకి ఓటు వేయడం, గెలిపించడం ధర్మం అవుతుందా?
అవినీతి నాయకులని ఆరాధించడం ధర్మం అవుతుందా?
జనం చెడిపోయారు.. మంచికి రోజులు కావు అని తిట్టుకుంటూ.. కూర్చోవడం ధర్మం అవుతుందా?
కానే కాదు కదా!
అందుకే... లోక్‌సత్తా తనకెంత బలముంది అని ఆలోచించి పోరాటం మొదలుపెట్టలేదు దేశానికి అవసరం కాబట్టి పోరాటం మొదలుపెట్టింది
నిజమే
లోక్‌సత్తా నోట్లు పెట్టి ఓట్లు కొనదు...
కానీ మీ ఓటుకు అన్ని పార్టీలకన్నా ఎక్కువ విలువ తీసుకురాగల సత్తా ఉంది..
నల్ల డబ్బుతో బహిరంగసభలకి లక్షల జనాన్ని తరలించదు..
కానీ.. కోట్లమందికి.. నిజాలని నిర్భయంగా చెప్పే శక్తి ఉంది..
ఓట్ల కోసం జనాన్ని రెచ్చగొట్టడానికి, చిచ్చుపెట్టడానికి, మభ్యపెట్టడానికి సొంత ఛానళ్లు, పత్రికలు లేవు..
కానీ, మన ప్రతి సమస్యకి పరిష్కారం చూపే సత్తా ఉంది.. ఆలోచించండి...

**ధర్మం వైపు నిలబడండి.. లోక్‌సత్తా వైపు నిలబడండి..**
**ఈల గుర్తుకు ఓటేయండి.. లోక్‌సత్తాని గెలిపించండి"**

# లోక్‌సత్తాపార్టీ ప్రచార దృశ్యాలు

















RNI.Reg. No. APTEL/2010/32219 Postal Reg. No. HD/1126/2013-15 Published on 2nd, May April, 2014







లోక్‌సత్తా పార్టీ ప్రచారంలో డా॥ జయప్రకాష్ నారాయణ్

Book-Post

PRINTED MATTER

To,

If not delivered please return to:

Lok Satta Times

8-2-674B/2/9, Plot No. 93
Happy valley, Road No. 13A
Banjara Hills, Hyderabad - 500 034

Edited, Printed & Published at Hyderabad by Dr. Jayaprakash Narayan, Flat No. B. 504, Pasha Court, Somajiguda, Hyderabad - 500 082, Printed at Kala Jyothi Process Pvt., Ltd., 1-1-60/5, RTC"X" Roads, Hyderabad